
KR TV
మన క్రాంతి
ఇది వాస్తవ పత్రిక...




Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి : 01 సంచిక :98 | శనివారం 08 మార్చి 2025 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు : 8 వెల: 3 రూ/-

## రాష్ట్రంలో 21 మంది ఐపీఎస్ అధికారుల బదిలీ




### ఏపీ జల దోపిడీపై రేవంత్ రెడ్డి

# మొద్దు నిద్ర వీడాలి

**: హరీశ్‌రావు**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జల దోపిడీపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మొద్దు నిద్ర వీడాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సూచించారు. బనకచర్ల ద్వారా 200 టీఎంసీల కృష్ణా నీళ్ల తరలింపు కోసం ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు కుట్ర చేస్తుంటే రేవంత్ రెడ్డి ఎందుకు మౌనం వహిస్తున్నారని హరీశ్‌రావు ప్రశ్నించారు.




## ఎమ్మెల్సీ ఎన్నికల్లో గుణపాఠం చెప్పినా

### మీ తీరు మారదా? సీఎంపై బండి సంజయ్ ఫైర్


రాష్ట్రంలోని మున్సిపాలిటీలలో పనిచేసే ఔట్ సోర్సింగ్ శానిటేషన్ ఉద్యోగుల విషయంలో తెలంగాణ ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తోందని కేంద్ర మంత్రి బండి సంజయ్ ధ్వజమెత్తారు. ఇప్పటి వరకు శానిటరీ ఇన్ స్పెక్టర్లకు నెల వేతనం రూ.22 వేలు చెల్లిస్తుండగా, ఆ వేతనాన్ని రూ.16,600లకు తగ్గించడం దారుణం అన్నారు




## ప్రభుత్వ పథకాలతో

### సామాన్యుల జీవితాల్లో మార్పు

**ప్రధాని మోడీ**



భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కేంద్ర పాలిత ప్రాంతం దాద్రా నగర్ హవేలిలో పర్యటించారు. ఈ సందర్భంగా రూ.2580 కోట్ల అభివృద్ధి పనులను మోదీ ప్రారంభించారు. సిల్వాసాలో రూ. 460 కోట్ల నిధులతో నిర్మించిన నమో ఆస్పత్రిని ప్రారంభించారు మోదీ. ఈ ప్రాంతంలో ఉన్న ఆదివాసీలకు నమో ఆస్పత్రి ఎంతో ఉపయోగంగా ఉంటుంది.

దాద్రా-నాగర్ హవేలీ చేరుకున్న ప్రధాని మోదీకి ప్రజల నుంచి అపూర్వ స్వాగతం లభించింద. సిల్వాసాలో, ప్రధానమంత్రి మోదీ కేంద్రపాలిత ప్రాంతం కోసం రూ. 2,580 కోట్లకు పైగా విలువైన అనేక అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. అనంతరం నమో ఆసుపత్రిని ప్రధానమంత్రి ప్రారంభించారు. ప్రభుత్వ విభాగాలు, సంస్థల్లో కొత్తగా నియమితులైన వారికి నియామక పత్రాలను కూడా అందజేశారు. దీని తరువాత, ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ, మన రాష్ట్రం ఆధునిక గుర్తింపుతో ఉద్భవిస్తోందని అన్నారు. సిల్వస్సా అన్ని ప్రాంతాల ప్రజలు నివసించే నగరంగా మారింది. దాద్రా - నాగర్ హవేలీలలో కొత్త అవకాశాలు ఎంత వేగంగా అభివృద్ధి చెందాయో ఇక్కడి విశ్వనగర వాతావరణం చూపిస్తుందన్నారు ప్రధాని.

చాలా సంవత్సరాల తర్వాత ఇక్కడికి వచ్చే అవకాశం పొందానని ప్రధాని మోదీ అన్నారు. గతంలో సిల్వస్సా, మొత్తం దాద్రా - నాగర్ హవేలీ, డామన్-డయ్యూ చాలా భిన్నంగా ఉండేవన్నారు. సముద్ర తీరంలోని ఈ చిన్న ప్రదేశంలో ఏమి జరుగుతుందో అని ప్రజలు కూడా అనుకునేవారు. కానీ ఇక్కడి ప్రజల సామర్థ్యాలపై నమ్మకం ఉంది. అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న వారందరికీ అభినందనలు అంటూ ప్రధాని పేర్కొన్నారు

# ప్రజా భవన్‌లో

## నేడు అన్ని పార్టీల ఎంపీల సమావేశం..




నేడు ప్రజా భవన్‌లో అన్ని పార్టీల ఎంపీల సమావేశం జరగనుంది. కేంద్ర ప్రభుత్వం వద్ద రాష్ట్రానికి సంబంధించిన పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారానికి అన్ని పార్టీల ఎంపీలతో సమావేశం నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. డిప్యూటీ సీఎం అధ్యక్షతన భట్టి విక్రమార్క అధ్యక్షతన నేడు 11 గంటలకు ప్రజాభవన్ లో ఈ సమావేశం ఏర్పాటు చేశారు.

ఈ సమావేశంలో కేంద్ర ప్రభుత్వం వద్ద అపరిష్కృతంగా ఉన్న రాష్ట్రానికి సంబంధించిన వివిధ సమస్యలపై చర్చించనున్నారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలపై ఎంపీలు రాష్ట్రం పక్షాన పార్లమెంట్‌లో, కేంద్ర ప్రభుత్వం వద్ద మాట్లాడాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రయత్నం చేస్తుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరవుతున్నారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లతో పాటు రాష్ట్రానికి సంబంధించిన ఎంపీలందరిని శుక్రవారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు స్వయంగా ఫోన్ చేసి సమావేశానికి ఆహ్వానించారు.

## విద్యావ్యవస్థలో

### రాజకీయ జోక్యం ఉండబోదు..




విద్యావ్యవస్థలో రాజకీయ జోక్యం ఉండబోదని, ఎలాంటి యాప్‌ల గొడవ ఉండదని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. 'వన్ క్లాస్-వన్ టీచర్' ఉండేలా ప్రతి పంచాయతీకి ఒక మోడల్ స్కూల్ పెట్టాలన్న లక్ష్యంతో ఉన్నామని చెప్పారు. మహిళల పట్ల గౌరవం పెరిగేలా విద్యావ్యవస్థలో సిలబస్‌ను రూపొందిస్తున్నామన్నారు.

# ఆర్టీసీ ఉద్యోగులకు

## రేవంత్ సర్కార్ శుభవార్త

తెలంగాణ ప్రభుత్వం ఆర్టీసీ ఉద్యోగులకు శుభవార్త చెప్పింది. యాజమాన్యంతో చర్చించి ఆర్టీసీ ఉద్యోగులకు 2.5 శాతం డిఏ ప్రకటిస్తున్నట్లు రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మహాలక్ష్మి పథకం అమలు నుంచి ఇప్పటి వరకు 150 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారు. దాదాపు 5 వేల కోట్ల విలువైన ప్రయాణాన్ని మహిళలు ఉచితంగా అందించినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు.





## బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకలపై కేసీఆర్ సమావేశం




## నేటిమాట

"మీరు సంపన్నం కావాలంటే, మీకున్న డబ్బును సరైన విధంగా ఉపయోగించడం నేర్చుకోండి."



-వారెన్ బఫెట్

## సీఎం రేవంత్ రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్‌కు తమిళనాడు సీఎం స్టాలిన్ లేఖ

డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా తమిళనాడు సీఎం, డీఎంకే చీఫ్ స్టాలిన్ మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. కేంద్రం డీలిమిటేషన్ ప్రవేశపెడితే తమ హక్కుల్ని కాలరాస్తాయని, రాష్ట్రాల్లోని ఎంపీ సీట్లు తగ్గుతాయని స్టాలిన్ ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. ముఖ్యంగా జనాభా నియంత్రణలో మెరుగ్గా వ్యవహరించిన దక్షిణాది రాష్ట్రాలకు తీరని నష్టం జరుగుతుందని స్టాలిన్ చెబుతున్నారు. ఇందులో భాగంగా డీలిమిటేషన్‌కి వ్యతిరేకంగా జాయింట్ యక్షన్ కమిటీ (జేఏసీ) ఏర్పాటు చేయబోతున్నట్లు తాజాగా ప్రకటించారు.




## కాంగ్రెస్ సర్కారు గారడీలో

### సామాన్యులే సమిధలు : కేటీఆర్

రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ పడిపోవడంపై రేవంత్ సర్కార్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారం కోసం ఎల్ఆర్ఎస్ రద్దు చేస్తామంటారు, అధికారం దక్కాక ఆదాయం కోసం ఎల్ఆర్ఎస్ ముద్దు అంటారని మండిపడ్డారు. హైడ్రా, ఆర్ఆర్ ట్యాక్స్ పేరుతో హైదరాబాద్‌లో అరాచకం సృష్టించారని విమర్శించారు. మూసీ ప్రక్షాళన పేరుతో పేదల ఇండ్లు కూల్చివేశారని మండిపడ్డారు.




## హస్తిన పర్యటనలతో సెంచరీ కొట్టడం ఖాయం..

**రేవంత్‌పై లక్ష్మణ్ సెటైర్లు**

సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా నాలుగు బహిరంగ సభలు పెట్టినా ఫలితం మాత్రం శూన్యమేనని వ్యాఖ్యానించారు తెలంగాణ బీజేపీ ఎంపీ లక్ష్మణ్. తెలంగాణలో ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలపై ఆయన మీడియాతో మాట్లాడారు. 38వ సారి రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటనకు వెళ్తున్నారు. త్వరలో సెంచరీ కొడతారు.



## రాష్ట్రంలో 21 మంది ఐపీఎస్ అధికారుల బదిలీ

తెలంగాణలో మళ్లీ ఐపీఎస్ అధికారుల బదిలీలు జరిగాయి. తాజాగా 21 మంది ఐపీఎస్‌లను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఒక అడిషనల్ డీజీ, ఇద్దరు ఐజీపీలు, ఇద్దరు డీఐజీలు బదిలీలు అయ్యారు. అదనపు డీజీ(పర్సనల్)గా అనిల్ కుమార్, ఎస్పీఎఫ్ డైరెక్టర్‌గా అనిల్ కుమార్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు

ఐడీ ఐజీగా ఎం శ్రీనివాసులు, రామగుండం సీపీగా అంబర్ కిశోర్ ఝా, వరంగల్ సీపీగా సన్‌ప్రీత్ సింగ్, ఇంటెలిజెన్స్ ఎస్పీగా సింధూశర్మ, మహిళా భద్రత విభాగం ఎస్పీగా చేతన, నార్కోటిక్ బ్యూరో ఎస్పీగా రూపేశ్, కామారెడ్డి ఎస్పీగా రాజేశ్ చంద్ర, నిజామాబాద్ సీపీగా సాయిచైతన్య, సంగారెడ్డి ఎస్పీగా పారితోష్ పంకజ్, కరీంనగర్ ఎస్పీగా గౌస్ ఆలం, ఆదిలాబాద్ ఎస్పీగా అఖిల్ మహాజన్, యాదాద్రి భువనగిరి డీసీపీగా అక్షాన్స్ యాదవ్, రాజన్న సిరిసిల్ల ఎస్పీగా మహేశ్ బాబాసాహెబ్, మంచిర్యాల డీసీపీగా ఏ భాస్కర్, సూర్యాపేట ఎస్పీగా నరసింహ, హైదరాబాద్ సెంట్రల్ జోన్ డీసీపీగా శిల్పవల్లి, ఎస్ఐబీ ఇంటెలిజెన్స్ ఎస్పీగా సాయి శేఖర్, పెద్దపల్లి డీసీపీగా కరుణాకర్, సీఐడీ ఎస్పీగా రవీందర్ బదిలీ అయ్యారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో గుణపాఠం చెప్పినా మీ తీరు మారదా? సీఎంపై బండి సంజయ్ ఫైర్

మొదటి పేజీ తరువాయి

డ్రైవర్లు, వర్క్ ఇన్ స్పెక్టర్లకు 25 శాతానికిపైగా వేతనాలు తగ్గించడం కాంగ్రెస్ ప్రభుత్వ మతిలేని చర్య అన్నారు. మున్సిపాలిటీల్లో ఔట్ సోర్సింగ్ సిబ్బంది వేతనాలు తగ్గించిన ప్రభుత్వ నిర్ణయంపై ఇవాళ బండి సంజయ్ ప్రకటన విడుదల చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పినా తీరు మారకపోవడం బాధాకరం అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగుల వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చి అందుకు భిన్నంగా వ్యవహరించడం ఎంత వరకు సమంజసం అని నిలదీశారు.

సీఎం గారు.... ఇదేం పాలన?:

పట్టణాల పరిశుభ్రతలో శానిటేషన్ సిబ్బంది పాత్ర అత్యంత కీలకం అని కరోనా మహమ్మారి కాలంలో ప్రాణాలను పణంగా పెట్టి వారందించిన సేవలు మరువలేనివని బండి సంజయ్ అన్నారు. అలాంటిది వారికి వేతనాలు పెంచాల్సింది పోయి డ్రైవర్లు, వర్క్ ఇన్ స్పెక్టర్లకు వేతనాలు తగ్గించడంపై మండిపడ్డారు. పెంచాల్సిన వేతనాలను తగ్గించడమేంటి? ఇదేం పాలన సీఎం గారు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగులకు డీఏలు ఇవ్వకుండా ఔట్ సోర్సింగ్ సిబ్బందికి వేతనాలు పెంచకపోవడం ఏంటని మండిపడ్డారు. నాలుగేళ్లుగా ఔట్ సోర్సింగ్ సిబ్బందికి వేతనాలు ఎందుకు పెంచడం లేదు? తక్షణమే ఔట్ సోర్సింగ్ సిబ్బందికి వేతనాలను పెంచాలని డిమాండ్ చేశారు. మున్సిపాలిటీల్లో పనిచేసే ఔట్ సోర్సింగ్ శానిటరీ ఇన్ స్పెక్టర్లు, డ్రైవర్ల వేతనాల్లో భారీగా కోత విధించడాన్ని చూస్తుంటే ఉద్యోగులు, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ సిబ్బందిపట్ల కాంగ్రెస్ కు ఉన్న వ్యతిరేక భావం అర్థమవుతోందన్నారు. తెలంగాణ ప్రజలు విజ్ఞులు, అన్నీ గమనిస్తున్నారు. తక్షణమే చేసిన పొరపాటును సరిదిద్దుకుని మున్సిపల్ డ్రైవర్లు, శానిటేషన్ వర్క్ ఇన్ స్పెక్టర్ల వేతనాలను సరిచేయడంతోపాటు రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీల్లో పనిచేసే ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ సిబ్బంది అందరికీ వేతనాలను పెంచాలని బీజేపీ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు.

## విద్యావ్యవస్థలో రాజకీయ జోక్యం ఉండబోదు..

విద్యావ్యవస్థలో రాజకీయ జోక్యం ఉండబోదని, ఎలాంటి యాప్‌ల గొడవ ఉండదని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. 'వన్ క్లాస్-వన్ టీచర్' ఉండేలా ప్రతి పంచాయతీకి ఒక మోడల్ స్కూల్ పెట్టాలన్న లక్ష్యంతో ఉన్నామని చెప్పారు. మహిళల పట్ల గౌరవం పెరిగేలా విద్యావ్యవస్థలో సిలబస్‌ను రూపొందిస్తున్నామన్నారు. ఈ నెలలోనే 16,473 పోస్టులకు డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తామని స్పష్టం చేశారు. రాష్ట్ర చరిత్రలో తొలిసారి టీచర్ల సీనియారిటీ జాబితా ప్రకటిస్తామని, వారి బదిలీల కోసం ప్రత్యేక చట్టం తీసుకొస్తామని మంత్రి లోకేశ్ చెప్పుకొచ్చారు.

శుక్రవారంశాసనసభలో మంత్రి నారా లోకేశ్ మాట్లాడారు. '1994 నుంచి 2024 వరకు డీఎస్సీ ద్వారా 2 లక్షల 53 వేల మంది ఉపాధ్యాయులను భర్తీ చేస్తే.. అందులో టీడీపీ అధికారంలో ఉన్న సమయంలో లక్షా 80 వేల 22 పోస్టులు భర్తీ చేసింది. ఇది 71 శాతం, టీడీపీకి ఉన్న చిత్త శుద్ధి ఇది. రిజర్వేషన్ ప్రక్రియను నిర్ధారించడంలో ఈసారి డీఎస్సీ కాస్త ఆలస్యం అయింది. మార్చిలోనే 16,473 పోస్టులకు నోటిఫికేషన్ ఇస్తాం. విద్యా సంబంధిత అంశాలపై వైసీపీకి చెందిన సంఘంతో సహా అన్ని వర్గాలతో చర్చించాం. టీచర్ల సీనియారిటీ జాబితాను త్వరలోనే బహిర్గతం చేయబోతున్నాం. విద్యావ్యవస్థలో రాజకీయ జోక్యం ఉండబోదు, ఎలాంటి యాప్‌ల గొడవ ఉండదు. గత ప్రభుత్వం ఐబీ సిలబస్‌ను అమలు చేసే రిపోర్ట్ కోసం ఐదు కోట్లు ఖర్చు చేసింది. ఉపాధ్యాయులను కూడా సిద్ధం చేయకుండా.. CBSE సిలబస్‌లో పరీక్షలు నిర్వహించారు. ఫలితాలు ప్రతికూలంగా ఉన్నాయి. అందుకే మూడు ఏళ్లలో అందరినీ సిద్ధం చేసి CBSE ను అమలు చేస్తాం' అని మంత్రి తెలిపారు.

వన్ క్లాస్-వన్ టీచర్ ఉండేలా ప్రతి పంచాయతీకి ఒక మోడల్ స్కూల్ పెట్టాలన్న లక్ష్యం తో ఉన్నాం. మహిళల పట్ల గౌరవం పెరిగేలా విద్యావ్యవస్థలో సిలబస్‌ను రూపొందిస్తున్నాం. విద్యా వ్యవస్థలో ఉపాధ్యాయులు ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. విద్యార్థులకు బ్యాగ్ బరువు తగ్గించేలా ప్రయత్నాలు చేస్తున్నాం. విద్యార్థులకు నాణ్యమైన యూనిఫామ్ ఇస్తున్నాం. విద్యా రంగంలో సంస్కరణల కోసం అన్ని వర్గాలు కలిసి పని చేయాలి. అప్పుడే దేశానికే ఆదర్శంగా ఏపీ నిలుస్తుంది' అని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు.

## అబద్ధాల్లో చంద్రబాబు డబుల్ పీహెచ్‌డీ: సాకే శైలజానాథ్




అబద్ధాలు చెప్పటంలో చంద్రబాబు డబుల్ పీహెచ్‌డీ చేశారంటూ వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి సాకే శైలజానాథ్ దుయ్యబట్టారు. అధికారంలోకి రావటానికీ, వచ్చాక కూడా అబద్ధాలు ఆడటం చంద్రబాబుకు అలవాటు అంటూ మండిపడ్డారు. రాష్ట్రం శ్రీలంకలాగ మారుతోందంటూ చంద్రబాబు, పవన్ కళ్యాణ్, పురంధేశ్వరి పదేపదే విష ప్రచారం చేశారు. రూ.14 లక్షల కోట్ల అప్పు రాష్ట్రానికి ఉన్నట్టు ప్రచారం చేశారు.. వాస్తవానికి చంద్రబాబు ఇప్పుడు చేస్తున్న అప్పులతో అల్లాడిస్తున్నారు. చంద్రబాబు చేస్తున్న అప్పుల కేకలు పవన్ కళ్యాణ్‌కి వినపడటం లేదా?" అంటూ శైలజానాథ్ ప్రశ్నించారు.

"గవర్నర్ స్పీచ్‌లో కూడా అబద్దాలు చెప్పారు. వైఎస్సార్‌సీపీ సభ్యులు అసెంబ్లీలో అప్పుల గురించి అడిగితే వాస్తవాలు బయట పడ్డాయి. ఇప్పటి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఏకంగా శ్రీలంకని మించి అప్పులు చేశారన్నారు. బీజేపీ నేత పురంధేశ్వరి కూడా రూ.12 లక్షల అప్పు ఉందన్నారు. ప్రజలను మోసం చేయటానికి వీరంతా కలిసి వ్యవస్థీకృత నేరం చేశారు. అప్పటి జగన్ ప్రభుత్వంపై ఒక ప్రణాళికాబద్ధంగా దుష్ప్రచారం చేశారు. చంద్రబాబు ఈ 9 నెలలకే లక్షా 47 వేల కోట్ల అప్పు చేశారు. ఈ తెచ్చిన అప్పంతా ఎవరికి ఇచ్చారు?" అంటూ శైలజానాథ్ నిలదీశారు. 'ప్రజలకు ఇచ్చారా? పెద్దవాళ్లే పంచుకున్నారా?. సంపద సృష్టిస్తామని చెప్పి అప్పులు చేస్తున్నారు. సూపర్ సిక్స్ పథకాలన్నిటినీ వెంటనే అమలు చేయాలి. అప్పులు తెచ్చి రాజధానిని కడుతున్నారు. అన్ని ప్రాంతాల ప్రజల సొమ్మును రాజధానిలో పెడుతున్నారు. కేంద్రం ఇస్తానన్న రూ.20 వేల కోట్లు తెచ్చి రాజధాని నిర్మాణం చేయాలి" అని సాకే శైలజానాథ్ డిమాండ్ చేశారు.

## ఏపీ జల దోపిడీపై రేవంత్ రెడ్డి మొద్దు నిద్ర వీడాలి : హరీశ్‌రావు

మొదటి పేజీ తరువాయి

బనకచర్ల ద్వారా గోదావరి వరద జలాలనే తీసుకువెళ్తున్నాం, తెలంగాణకు నష్టం లేదు అని ఏపీ నీళ్ల మంత్రి అంటే నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ మౌనం వహించడం వెనుక అంతర్యమేంటని ప్రశ్నించారు. మూడు నెలలుగా నాగార్జునసాగర్ కుడి కాలువ నుంచి రోజుకు 10వేల క్యూసెక్కులను ఏపీ తరలించుకుంటుంటే రాష్ట్ర ప్రభుత్వం మౌనంగా ఉందన్నారు. గోదావరి, కృష్ణా నీటిలో తెలంగాణ వాటాను ఏపీ ఇష్టారాజ్యంగా తరలలించే కుట్రలు చేస్తుంటే ఈ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి, ఉత్తం కుమార్ రెడ్డి సహా ఒక్క నాయకుడికి పట్టింపు లేదు అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు.

"బనకచర్ల తో తెలంగాణకు ఏమి నష్టం" అని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టంగా మాట్లాడి మూడు రోజులైనా ఒక్కరూ గట్టిగా స్పందించలేదు. తెలంగాణ నీటి ప్రయోజనాలు ఈ సర్కారుకు పట్టవా? అక్రమంగా నీటిని తరలించుకు పోతుంటే మొద్దు నిద్రలో ఉంటారా..? చంద్రబాబును అడ్డుకునే ధైర్యం, కేంద్రాన్ని అడిగే దమ్ము కాంగ్రెస్, బీజేపీ ఎంపీలకు లేదా? చంద్రబాబుతో బీజేపీ, రేవంత్ దోస్తీ చేస్తూ తెలంగాణను మోసం చేస్తారా? అని హరీశ్‌రావు ప్రశ్నించారు.

బాబు, రేవంత్, బీజేపీ మధ్య లోపాయికార ఒప్పందం ఏమిటి? బిఆర్ఎస్ పార్టీ గొంతెత్తినా మీకు చలనం కలగదా? కాంగ్రెస్, బిజెపి తీరు తెలంగాణ తాగు, సాగు నీటి రంగానికి గొడ్డలి పెట్టుగా మారుతున్నది. తెలంగాణ ప్రయోజనాల కోసం బిఆర్ఎస్ పార్టీ పడుతున్న ఆరాటం మీకు ఎలాగూ అర్థం కాదు, కనీసం మీడియాలో వస్తున్న కథనాలను చూసైనా కదలండి. ఇప్పటికైనా ఏపీ ప్రభుత్వ జల దోపిడీని అడ్డుకోండి. కేంద్రాన్ని నిలదీయండి. రేవంత్ సహా బిజెపి ఎంపీలు, కేంద్ర మంత్రులు మౌనం వీడండి! అని హరీశ్‌రావు సూచించారు.

## కాంగ్రెస్ సర్కారు గారడీలో సామాన్యులే సమిధలు: కేటీఆర్

రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ పడిపోవడంపై రేవంత్ సర్కార్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారం కోసం ఎల్ఆర్ఎస్ రద్దు చేస్తామంటారు, అధికారం దక్కాక ఆదాయం కోసం ఎల్ఆర్ఎస్ ముద్దు అంటారని మండిపడ్డారు. హైడ్రా, ఆర్ఆర్ ట్యాక్స్ పేరుతో హైదరాబాద్‌లో అరాచకం సృష్టించారని విమర్శించారు. మూసీ ప్రక్షాళన పేరుతో పేదల ఇండ్లు కూల్చివేశారని మండిపడ్డారు. ఫలితంగా రిజిస్ట్రేషన్లు పాతాళానికి పడిపోయాని ధ్వజమెత్తారు. ఆదాయం అడుగంటడంతో ప్రభుత్వ ఖజానా ఖాళీ అయిపోయిందని చెప్పారు.

అధికారంలోకి వచ్చిన ఏడాదిలో లక్షన్నర కోట్ల అప్పులు చేశారని, హామీల అమలు మాత్రం గాల్లో కలిసిపోయిందని విమర్శించారు. కాంగ్రెస్ 15 నెలల పాలన నిర్వాకం మూలంగా రియల్టర్లు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని చెప్పారు. కాంగ్రెస్ సర్కారు గారడీలో సామాన్యులే సమిధలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## సీఎం రేవంత్ రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్‌కు తమిళనాడు సీఎం స్టాలిన్ లేఖ

డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా తమిళనాడు సీఎం, డీఎంకే చీఫ్ స్టాలిన్ మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. కేంద్రం డీలిమిటేషన్ ప్రవేశపెడితే తమ హక్కుల్ని కాలరాస్తాయని, రాష్ట్రాల్లోని ఎంపీ సీట్లు తగ్గుతాయని స్టాలిన్ ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. ముఖ్యంగా జనాభా నియంత్రణలో మెరుగ్గా వ్యవహరించిన దక్షిణాది రాష్ట్రాలకు తీరని నష్టం జరుగుతుందని స్టాలిన్ చెబుతున్నారు. ఇందులో భాగంగా డీలిమిటేషన్‌కి వ్యతిరేకంగా జాయింట్ యక్షన్ కమిటీ (జేఏసీ) ఏర్పాటు చేయబోతున్నట్లు తాజాగా ప్రకటించారు. ఈ నేపథ్యంలోనే 7 రాష్ట్రాల సీఎంలు, పార్టీల అధినేతలకు సీఎం స్టాలిన్ లేఖలు రాశారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి , కేరళ సీఎం పినరయి విజయన్, ఏపీ సీఎం చంద్రబాబు, ఒడిశా సీఎం మోహన్ చరణ్ మాఝీ, బెంగాల్ సీఎం మమతా బెనర్జీల, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, పుదుచ్చేరి సీఎం ఎన్ రంగస్వామిలను ఆహ్వానించారు.

అదేవిధంగా వైఎస్ఆర్‌సీపీ, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, ఎంఐఎం, సీపీఐ, సీపీఎం, తెలంగాణ, ఏపీ కాంగ్రెస్, టీడీపీ, జనసేన చీఫ్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, పంజాబ్, వెస్ట్ బెంగాల్, ఒడిశా రాష్ట్రాల్లోని పలు పార్టీల చీఫ్‌లకు లేఖలు రాశారు. మార్చి 22న చెన్నైలో మొదటి జేఏసీ సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వీరంతా జేఏసీలో చేరాలని, పార్టీలోని ముఖ్య నేతలను ప్రతినిధులుగా ఈ సమావేశానికి పంపాల్సిందిగా కోరారు. ఈ వివరాలను తన ఎక్స్ ఖాతా వేదికగా సీఎం స్టాలిన్ పంచుకున్నారు.

## ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిగా కొణిదెల నాగబాబు నామినేషన్



ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిగా జనసేన ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబు నామినేషన్ దాఖలు చేశారు. ఆయన అభ్యర్థిత్వాన్ని మంత్రి నారా లోకేశ్ , భాజపా ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు, తెదేపా ఏపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు బలపరిచారు. రిటర్నింగ్ అధికారిణి వనితారాణికి నాగబాబు నామపత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో మంత్రి నాదెండ్ల మనోహర్ , ఎమ్మెల్యేలు కొణతాల రామకృష్ణ, బొలిశెట్టి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## హైదరాబాద్ పై రాజకీయం మాట్లాడను.. ఏమైనా అంటే ఎటాక్ చేస్తారు: చంద్రబాబు

హైదరాబాద్ పరిపాలన విషయంలో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ అంశంపై తాను మాట్లాడితే రేపు వాళ్ళు నాపై ఎటాక్ చేస్తారు. అది డిఫరెంట్ ఇష్యూ అన్నారు. తాజాగా రిపబ్లిక్ టీవీ కాంక్లేవ్‌కు హాజరైన చంద్రబాబు నాయుడు ఈ వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్‌ను పరిపాలిస్తున్న తీరుతో మీరు సంతోషంగా ఉన్నారా అని యాంకర్ అడిగిన ప్రశ్నకు బదులిచ్చిన చంద్రబాబు.. పై విధంగా వ్యాఖ్యానించారు. అయితే హైదరాబాద్ అభివృద్ధి కోసం బలమైన పునాదులు వేశామని చెప్పారు. నగర అభివృద్ధి కోసం బెస్ట్ ఎకో సిస్టం తీసుకువచ్చామని 25 ఏళ్ల క్రితం నేను ఒక హైటెక్ సిటీ బిల్డింగ్ స్టార్ట్ చేశాను. అది మొదటి ప్రారంభం. తర్వాత భారీగా ఇంజనీరింగ్ కాలేజీలు ప్రారంభించానన్నారు. ఇంజినీరింగ్ కాలేజీలు, నియామకాలు చేపట్టడంతో ప్రపంచవ్యాప్తంగా తెలుగు వాళ్ళు మైగ్రేట్ అయ్యారన్నారు. ఇది నేను ఇవాళ గర్వాంగా చెప్పగలనన్నారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఏ దేశం వెళ్లినా 33 శాతం మంది తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ కు చెందిన వ్యక్తులే తలసరి ఆదాయంలో ముందువరుసలో ఉన్నారని చెప్పారు.

**నాటి నిర్ణయాలు ఇప్పుడు దేశానికి ఫలాలు:** హైదరాబాద్ లో 163 కిలోమీటర్ల ఎనిమిది లైన్లు కలిగిన ఓటర్ రింగ్ (%ూ==%) రోడ్డును నేషనల్ హైవేస్ రిఫామ్స్ కంటే ముందు నేను తీసుకువచ్చాను. దేశంలోనే తొలిసారి గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టును తెచ్చాను. డబ్బులు చెల్లించకుండానే పాలసీ తీసుకురావడం ద్వారానే ఈ ఎయిర్ పోర్టును తీసుకురాగలిగానన్నారు. 2000 సంవత్సరం ప్రాంతంలో బయోటెక్నాలజీ పార్క్ ను ప్రారంభించాను. ఈ పార్క్ నుంచే కరోనాకు వ్యాక్సిన్ వచ్చింది. భారత్ బయోటెక్ నుంచి వచ్చింది. అలాగే వందదేశాలకు వ్యాక్సిన్ ఎగుమతి ఇక్కడి నుంచే చేయగలిగింది. నేను ఈ పార్క్ ను ప్రారంభించినప్పుడు ప్రతిఒక్కరూ ఈ బయోటెక్ ఏంటి అని ప్రశ్నించారు. కానీ నేను ప్రారంభించిన ఆధునిక సాంకేతికతకు సంబంధించిన ఫలితాలు ఇప్పుడు దేశానికి అందుతున్నాయన్నారు.

**2047 నాటికి ఇండియా నెంబర్ వన్:** ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో భారత్ అభివృద్ధిలో దూసుకుపోతున్నదని చంద్రబాబు చెప్పారు. ఇండియా 2047 నాటికి నంబర్ వన్ స్థానానికి చేరుతుందనని అమెరికాతో పోలిస్తే భారత్ జీడీపీ వృద్ధిరేటు బాగుందన్నారు. ప్రపంచ టెక్నాలజీలో ఇండియా వాళ్లదే కీలక పాత్ర అన్నారు. గతంలో ఐటీ గురించి మాట్లాడాను. ఇప్పుడు ఏఐ గురించి మాట్లాడుతున్నాను. ఏఐ వల్ల కొన్ని దుష్ప్రభావాలు ఉన్నా అనేక లాభాలు ఉన్నాయన్నాయని చెప్పారు.

## హస్తిన పర్యటనలతో సెంచరీ కొట్టడం ఖాయం.. రేవంత్‌పై లక్ష్మణ్ సెటైర్లు

మొదటి పేజీ తరువాయి

సీఎం రేవంత్ రెడ్డి పాలనపై పట్టు సాధించకపోవడంతో పాలనపడకేసింది. కేబినెట్ విస్తరణ చేయలేక, పీసీసీ కార్యవర్గం ఏర్పాటు చేసుకోలేక పోతున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు చెంప పెట్టు లాంటి తీర్పు ఇచ్చారు.

కాంగ్రెస్ అసమర్థ పాలనతో విసిగిన ప్రజలు.. మార్పు కోరున్నా అనే దానికి ఈ ఫలితాలు సంకేతం. అలవికాని హామీలు ఇచ్చి, అమలు చేయలేక బిక్క చూపులు చూస్తున్నారు. ఉద్యోగుల పదవీ విరమణ డబ్బులు చెల్లించలేకపోతున్నారు. సీఎం స్వయంగా నాలుగు బహిరంగ సభలు పెట్టినా ఫలితం శూన్యం. రేవంత్ 14 నెలల పాలనకు ఇది రెఫరెండంగా భావించాలి. బీఆర్ఎస్‌తో కాంగ్రెస్ కుమ్మక్కు అయ్యింది'అని ఆరోపించారు.

## ఆర్టీసీ ఉద్యోగులకు రేవంత్ సర్కార్ అదిరిపోయే శుభవార్త

తెలంగాణ ప్రభుత్వం ఆర్టీసీ ఉద్యోగులకు శుభవార్త చెప్పింది. యాజమాన్యంతో చర్చించి ఆర్టీసీ ఉద్యోగులకు 2.5 శాతం డిఏ ప్రకటిస్తున్నట్లు రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మహాలక్ష్మి పథకం అమలు నుంచి ఇప్పటి వరకు 150 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారు. దాదాపు 5 వేల కోట్ల విలువైన ప్రయాణాన్ని మహిళలు ఉచితంగా అందించినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ఈ పథకం వల్ల దాదాపు ప్రతి రోజూ 14 లక్షల మహిళలు అదనంగా ప్రయాణం చేస్తున్నారు. దీనివల్ల ఉద్యోగులపై పని ఒత్తిడి పెరిగినా.. వారు నిరంతరం శ్రమిస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందించారు. 2.5 శాతం డిఏ వల్ల ఆర్టీసీపై ప్రతి నెల 3.6 కోట్ల భారం పడనుందని.. అయినా సరే ఆర్టీసీ ఉద్యోగులకు డీఏ పెంచామని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు.

రాష్ట్ర ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడానికి వివిధ పథకాలు ప్రకటించింది. మహిళా దినోత్సవం సందర్భంగా ఇందిరా మహిళా శక్తి ద్వారా 600 బస్సులు మహిళా సమైక్య సంఘాల ద్వారా ఆర్టీసీతో అద్దె ఒప్పందం చేసుకోనున్నారు. శనివారం మొదటి దశలో 150 బస్సులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఇందిరా మహిళా శక్తి బస్సులు మొదటి దశలో 150 మండలాల్లో ప్రతి మండలానికి ఒక మండల మహిళా సమైక్య సంఘం ద్వారా ఒక బస్సు ప్రారంభం కానుంది. ఈ పైలెట్ ప్రాజెక్టు పాత ఉమ్మడి జిల్లాలైన వరంగల్, ఖమ్మం, కరీంనగర్, మహబూబ్ నగర్ జిల్లాల్లో మహిళా సంఘాలను ఎంపిక చేశారు.

## ప్రభుత్వ పథకాలతో సామాన్యుల జీవితాల్లో మార్పు: మోదీ

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కేంద్ర పాలిత ప్రాంతం దాద్రా నగర్ హవేలిలో పర్యటించారు. ఈ సందర్భంగా రూ.2580 కోట్ల అభివృద్ధి పనులను మోదీ ప్రారంభించారు. సిల్వాసాలో రూ. 460 కోట్ల నిధులతో నిర్మించిన నమో ఆస్పత్రిని ప్రారంభించారు మోదీ. ఈ ప్రాంతంలో ఉన్న ఆదివాసీలకు నమో ఆస్పత్రి ఎంతో ఉపయోగంగా ఉంటుంది.

దాద్రా-నాగర్ హవేలీ చేరుకున్న ప్రధాని మోదీకి ప్రజల నుంచి అపూర్వ స్వాగతం లభించింద. సిల్వాసాలో, ప్రధానమంత్రి మోదీ కేంద్రపాలిత ప్రాంతం కోసం రూ. 2,580 కోట్లకు పైగా విలువైన అనేక అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. అనంతరం నమో ఆసుపత్రిని ప్రధానమంత్రి ప్రారంభించారు. ప్రభుత్వ విభాగాలు, సంస్థల్లో కొత్తగా నియమితులైన వారికి నియామక పత్రాలను కూడా అందజేశారు. దీని తరువాత, ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ, మన రాష్ట్రం ఆధునిక గుర్తింపుతో ఉద్భవిస్తోందని అన్నారు. సిల్వస్సా అన్ని ప్రాంతాల ప్రజలు నివసించే నగరంగా మారింది. దాద్రా - నాగర్ హవేలీలలో కొత్త అవకాశాలు ఎంత వేగంగా అభివృద్ధి చెందాయో ఇక్కడి విశ్వనగర వాతావరణం చూపిస్తుందన్నారు ప్రధాని.

చాలా సంవత్సరాల తర్వాత ఇక్కడికి వచ్చే అవకాశం పొందానని ప్రధాని మోదీ అన్నారు. గతంలో సిల్వస్సా, మొత్తం దాద్రా- నాగర్ హవేలీ, డామన్-డయ్యూ చాలా భిన్నంగా ఉండేవన్నారు. సముద్ర తీరంలోని ఈ చిన్న ప్రదేశంలో ఏమి జరుగుతుందో అని ప్రజలు కూడా అనుకునేవారు. కానీ ఇక్కడి ప్రజల సామర్థ్యాలపై నమ్మకం ఉంది. అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న వారందరికీ అభినందనలు అంటూ ప్రధాని పేర్కొన్నారు. ఈ అభివృద్ధి ప్రచారంలో భాగంగా, ఇక్కడ అనేక ప్రాజెక్టులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు జరిగాయని ప్రధాన మంత్రి మోదీ అన్నారు. మౌలిక సదుపాయాలు, కనెక్టివిటీ, ఆరోగ్య సంరక్షణ, విద్య మరియు పర్యాటకం వంటి ప్రతి రంగానికి సంబంధించిన అనేక ప్రాజెక్టులు ఈ ప్రాంత అభివృద్ధిని మరింత వేగవంతం చేస్తాయన్నారు. ఇక్కడ కొత్త అవకాశాలను సృష్టిస్తాయని ప్రధాని అన్నారు.

దాద్రా - నాగర్ హవేలీ, డామన్-డయ్యూ.. ఈ రాష్ట్రాలు మనకు గర్వకారణం, మన వారసత్వం కూడా అని ప్రధాని మోదీ అన్నారు. అందువల్ల, ఈ రాష్ట్రాన్ని ఒక నమూనా రాష్ట్రంగా మారుస్తున్నామన్నారు. ఇది మొత్తం అభివృద్ధికి ప్రసిద్ధి చెందింది. ఒక దేశం-ఒక రేషన్ కార్డు ప్రతి వ్యక్తికి ఆహారాన్ని హామీ ఇచ్చింది. జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రతి కుటుంబానికి స్వచ్ఛమైన తాగునీరు చేరుతోంది. భారత్‌నెట్ ద్వారా డిజిటల్ కనెక్టివిటీ బలపడిందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ప్రధానమంత్రి జన్ ధన్ యోజన ప్రతి కుటుంబాన్ని బ్యాంకింగ్ సేవలకు అనుసంధానించిందని, ప్రతి లబ్ధిదారుడు ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన ప్రయోజనాలను పొందుతున్నారని ప్రధాని మోదీ అన్నారు. ఈ పథకాల విజయాలు ఇక్కడి ప్రజల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపాయి. ప్రభుత్వ పథకాలు వారి జీవితాల్లో తీసుకొచ్చిన సానుకూల మార్పులు చాలా విస్తృతమైన ప్రభావాలను చూపుతున్నాయని ప్రధాని మోదీ తెలిపారు.

## బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకలపై కేసీఆర్ సమావేశం



బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలపై పార్టీ అధినేత కేసీఆర్ అధ్యక్షతన సన్నాహక సమావేశం జరిగింది. ఏప్రిల్ 27న జరగబోయే బహిరంగ సభపై పార్టీ నేతలతో కేసీఆర్ సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా రజతోత్సవ వేడుకలపై పార్టీ నేతలకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. ఎర్రవెల్లిలోని కేసీఆర్ నివాసంలో జరిగిన ఈ సన్నాహక సమావేశానికి కేటీఆర్, హరీశ్‌రావు, మధుసూదనాచారి, శ్రీనివాస్ గౌడ్, నిరంజన్ రెడ్డి, కేఆర్ సురేశ్, బండా ప్రకాశ్, సబితా ఇంద్రారెడ్డి, కవిత, గంగుల కమలాకర్, తలసాని శ్రీనివాస్ యాదవ్, వినోద్ కుమార్, ఎర్రబెల్లి దయాకర్ రావు, లక్ష్మారెడ్డి, పద్మారావు గౌడ్, జగదీశ్ రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, దేశపతి శ్రీనివాస్, శేరి సుభాష్ రెడ్డితో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

## పదవుల కోసమే పార్టీ మారిన నాయకులు



మోత్కూర్ 07 మార్చ్ ( క్రాంతి న్యూస్) :మండలంలోని రాజకీయ పరిణామాల నేపథ్యంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొణతం యాకుబ్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పొన్నెబోయిన రమేష్ తీవ్ర స్థాయిలో వ్యాఖ్యలు చేశారు.పదవుల కోసం పార్టీలు మారిన బ్యాచ్, నీతి ముచ్చట్లు చెప్పడం చూస్తుంటే ఊసరవెల్లులు సిగ్గుపడుతున్నాయి అంటూ యాకుబ్ రెడ్డి, పోన్నబోయిన రమేష్ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. గత ఎన్నికల్లో బి.ఆర్.ఎస్ పార్టీలో ఉన్న వారు, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చూసి, పదవుల కోసమే పార్టీ మారారని ఆరోపించారు. ఎవరు 25 ఏళ్లుగా ఒకే పార్టీలో ఉన్నారు, ఎవరు పదవుల కోసమే పార్టీ మారారు అనేది ఈ ప్రాంత ప్రజలకు తెలుసన్నారు. తమ స్వగ్రామంలో తమ ఉనికికి భంగం కలుగుతుందని బిజెపి కి పరోక్ష మద్దతు ఇచ్చి, సొంత పార్టీ ఎంపీటీసీని ఓడించిందెవరో కూడా ప్రజలకు స్పష్టంగా తెలుసు అని పేర్కొన్నారు. అంబేద్కర్ చౌరస్తా, శ్రీకాంత్ చారి విగ్రహం వద్ద ప్రజా సమస్యలపై చర్చకు సిద్ధమని, పేర్కొన్న ఆయన, "మీ సామెల్ కు రాజకీయ బిక్ష పెట్టిన కెసిఆర్ పై విమర్శలు చేస్తే, సహించేది లేద అని, వ్యాఖ్యానించారు. గత పది సంవత్సరాలుగా ప్రజలకు ఎలాంటి సంక్షేమ పథకాలు అందించకపోయినా, ఇప్పుడు కొత్త వాగ్దానాలతో ప్రజలను మోసగించారని, తేల్చి చెప్పారు. అధికారం ఉన్నా, లేకున్నా పార్టీ పట్ల విశ్వాసంతో, నాయకుని పట్ల నమ్మకంతో పని చేస్తాం. మీలాగా అవకాశవాద రాజకీయాలు చేయం. అలాంటి వారు మాపై విమర్శలు చేస్తే ప్రజలే నవ్వుకుంటారు అని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు మాజీ అధ్యక్షులు, కొండ సోమమల్లూ, జిల్లా నాయకులు మర్రి అనిల్, మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి గజ్జి మల్లేశ్, మాజీ సర్పంచ్ బయ్యని పిచ్చయ్య, మాజీ ఎంపీటీసీ పానుగళ్ల విష్ణు, దామోదర్ రెడ్డి, నేర్లకంటి మచ్చగిరి తదితరులు పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ నాయకుల విమర్శలు హాస్యాస్పదం



మోత్కూర్ 07మార్చ్ ( క్రాంతి న్యూస్) తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్‌పై బి ఆర్ ఎస్ నాయకులు చేస్తున్న విమర్శలు హాస్యాస్పదమని, మోత్కూరు మార్కెట్ చైర్మన్ నూనెముంతల విమల వెంకటేశ్వర్లు గౌడ్ అన్నారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడిన అమే, ఇసుక దందా, భూ కబ్జాలు బి ఆర్ ఎస్ పాలనలోనే జరిగినట్లు ఆరోపించారు. ప్రస్తుతం ఎమ్మెల్యే సామెల్ నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని, కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టారని తెలిపారు.బి ఆర్ ఎస్ హయాంలో దుర్మార్గపు పాలన కొనసాగిందని, అయితే కాంగ్రెస్ హయాంలో ప్రజా పాలన కొనసాగుతుందని విమల వెంకటేశ్వర్లు గౌడ్ పేర్కొన్నారు. కమీషన్ల కోసం, బి ఆర్ ఎస్ నేతలు కోట్లాది రూపాయలను దుర్వినియోగం చేసి, తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చేశారని తీవ్ర విమర్శలు చేశారు. గత 10 ఏళ్లలో పేదలకు ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదని, ఇందిరమ్మ ఇండ్లు లభించలేదని ఎద్దేవా చేశారు. ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామెల్, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యల చొరవతో బిక్కేరు రైతులకు వానాకాలం, యాసంగి పంటలకు గోదావరి జలాలు అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. మోత్కూరులో ఆర్టీసీ బస్ డిపో, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, 30 పడకల ఆసుపత్రి, పోస్ట్ మార్టం సౌకర్యం కల్పించేందుకు ఎమ్మెల్యే సామెల్ కృషి చేస్తున్నారని తెలిపారు. బి ఆర్ ఎస్ నాయకులు విస్మరించిన బునాదిగాని కాల్వ అభివృద్ధికి రూ.267 కోట్లు మంజూరు చేయించారని, త్వరలోనే నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ద్వారా డబుల్ బ్రిడ్జి పనులకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తో శంకుస్థాపన జరగనుందని తెలిపారు. కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక, మతిభ్రమించి బి ఆర్ ఎస్ నేతలు అర్థరహిత విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. ఈ విమర్శలను మానుకోకపోతే, కాంగ్రెస్ కార్యకర్తలు తగిన బుద్ధి చెప్పడం ఖాయమని హెచ్చరించారు.

## మోత్కూర్ బాలికల వసతి గృహ అధికారికి జాతీయ మహిళా ఇన్స్పైర్, అవార్డు



మోత్కూర్ 07మార్చ్ ( క్రాంతి న్యూస్): మోత్కూరు సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహ అధికారి డి. రాజాలు భాయ్ ప్రఖ్యాత జాతీయ మహిళా ఇన్స్పైర్ 2025 అవార్డును అందుకున్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని హైదరాబాద్‌లోని బిర్లా టెంపుల్ భాస్కర ఆడిటోరియంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో పాన్ ఇండియా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఈ అవార్డు ప్రదానం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ సినీ నటుడు సుమన్ తల్వార్, కేంద్ర మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాల చారి, బాపు బొమ్మ అవార్డు గ్రహీత, ప్రముఖ సినీ నటి కే. దివ్యవాణి చౌదరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వీరి చేతుల మీదుగా డి. రాజాలు భాయ్ జాతీయ మహిళా ఇన్స్పైర్ 2025 అవార్డును అందుకున్నారు.ఈ సందర్భంగా రాజాలు భాయ్ మాట్లాడుతూ, జాతీయ స్థాయిలో ఈ అవార్డును అందుకోవడం చాలా గౌరవంగా ఉంది. ఇది నా బాధ్యతను మరింత పెంచింది. బాలికల అభివృద్ధి కోసం ఇంకా ఎక్కువ కృషి చేస్తానని పేర్కొన్నారు.ఈ ఘన విజయంపై మోత్కూరు ప్రాంత ప్రజలు, విద్యార్థులు, హాస్టల్ సిబ్బంది ఆమెను అభినందించారు.

# రికార్డ్ అసిస్టెంట్లకు

## వీ ఎల్ ఓ గా అవకాశం కల్పించాలి



మోత్కూర్ 07మార్చ్ (క్రాంతి న్యూస్)6 రాష్ట్రంలో 10,954 రెవిన్యూ గ్రామాలకు విలేజ్ లెవల్ ఆఫీసర్ (వీ ఎల్ ఓ ) పోస్టులను మంజూరు చేస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయాన్ని రాష్ట్ర క్యాబినెట్ ఆమోదించడంతో, రికార్డ్ అసిస్టెంట్లకు వీ ఎల్ ఓ గా అవకాశం కల్పించాలని, రికార్డ్ అసిస్టెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు దాసరి వీరన్న ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా వీఆర్వో పోస్టులు మంజూరు చేసినందుకు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 2,700 మంది రికార్డ్ అసిస్టెంట్లు పని చేస్తున్నారు. వీరిలో చాలామందికి 10 సంవత్సరాల అనుభవం ఉన్నందున, వారిని విలేజ్ లెవల్ ఆఫీసర్‌గా (వీ ఎల్ ఓ ) నియమించాలని, ఆయన డిమాండ్ చేశారు.అలాగే, 61 సంవత్సరాలు పూర్తయిన వీఆర్ ఏ వారసులకు ఉద్యోగావకాశం కల్పించాలని, అలాగే పోస్టింగ్ కేటాయించని 100 మంది రికార్డ్ అసిస్టెంట్లకు తక్షణమే ఆర్డర్ ఇవ్వాలని అసోసియేషన్ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బుంగ చరణ్ రాజ్, బాలస్వామి, స్వామి, జ్యోతి, భాస్కర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బొగ్గు ఉత్పత్తి వ్యయం తగ్గినప్పుడే మరింత సంక్షేమం సాధ్యం

### ఉద్యోగుల పని సంస్కృతి మెరుగు పడాల్సిన అవసరం ఉంది

### 38వ నిర్మాణాత్మక సమావేశంలో సీఎండీ ఎన్.బలరామ్



భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో,07 మార్చి (పబ్లిక్ న్యూస్):పోటీ మార్కెట్లో నిలదొక్కుకోవాలంటే సింగరేణి బొగ్గు ఉత్పత్తి వ్యయం తగ్గాల్సిన అవసరం ఉందని.. అలా జరిగితే ప్రస్తుతం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను కొనసాగించడంతోపాటు మరిన్ని నూతన పథకాలను ప్రారంభించుకోవడానికి అవకాశం ఉంటుందని సంస్థ చైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో గుర్తింపు కార్మిక సంఘం అయిన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ తో జరిగిన 38వ నిర్మాణాత్మక సమావేశంలో ఆయన మాట్లాడారు.

సింగరేణి సంస్థ బొగ్గు అమ్మకం ధరలు కోల్ ఇండియా ధరల కన్నా, విదేశీ బొగ్గు ధరతో పోల్చితే ఎక్కువగా ఉంటున్నాయని, కనుక మన బొగ్గుకు క్రమంగా డిమాండ్ తగ్గుతోందని, ఇది చాలా ఆందోళనకరమని పేర్కొన్నారు. భూగర్భనుల్లో ఉత్పత్తి వ్యయం టన్నుకు 12 నుంచి 16 వేల రూపాయలకు చేరుకుంటుందన్నారు. ఉత్పత్తి ఖర్చు తగ్గించాలంటే ఉద్యోగులు పూర్తి పని గంటలు సద్వినియోగం చేస్తూ యంత్రాలను పూర్తిగా వినియోగించాలన్నారు. గైర్హాజరీలు చేస్తున్న కార్మికులపై తీసుకునే కఠిన చర్యలకు సహకారం అందించాలని, తద్వారా క్రమశిక్షణను పెంచడం సాధ్యమవుతుందన్నారు. నాణ్యత పెంపుదలకు మరింత కృషి జరగాలన్నారు. ఈ అంశాలను సవాళ్లుగా స్వీకరించాలన్నారు. నేడు ప్రపంచం థర్మల్ విద్యుత్ నుండి సోలార్ విద్యుత్తు, ఇతర గ్రీన్ ఎనర్జీ విధానాల వైపు అడుగులు వేస్తోంది కనుక సింగరేణి సంస్థ కూడా తన మనుగడ కోసం సోలార్ విద్యుత్తు, కీలక ఖనిజాల ఉత్పత్తి వంటి వ్యాపార విస్తరణ చర్యలను చేపట్టాల్సి వస్తోందన్నారు. కార్మిక సంఘాలు కంపెనీ ఆర్థిక స్థితిగతులు అర్థం చేసుకొని కార్మికుల్ని చైతన్య పరచాలని. కంపెనీ అభివృద్ధికి తోడ్పాటును అందించాలని కోరారు.

సమావేశంలో పాల్గొన్న సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ.. సింగరేణి అభివృద్ధిలో కార్మికులు కీలకపాత్ర పోషిస్తుంటారని, కంపెనీ అభివృద్ధితోపాటు సంక్షేమానికి కూడా సమ ప్రాధాన్యతనిస్తే సింగరేణికి మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. గతంలో సింగరేణి సంస్థను కష్టాల నుండి కాపాడడానికి కార్మికులు ఎన్నో త్యాగాలు చేశారని, ఇప్పుడు కూడా కంపెనీని అగ్రస్థానంలో నిలపడానికి కార్మికులు తమ వంతు కృషి చేస్తారన్నారు. అయితే కేవలం కంపెనీ ఉత్పత్తిని మాత్రమే దృష్టిలో పెట్టుకోకుండా కార్మిక సంక్షేమానికి కూడా తగిన ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కార్మికులకు సొంత ఇంటి పథకాన్ని రూపొందించాలని, కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు పెంచాలని, సింగరేణి ఆధ్వర్యంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని నిర్మించాలని ఆయన కోరారు. గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య పలు సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకువచ్చారు.

సంస్థ చైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ గుర్తింపు కార్మిక సంఘం ద్వారా వివరించిన సమస్యలపై చర్యలు తీసుకుంటామని, ఆర్థిక పరమైన సమస్యలపై కమిటీలు వేసి చర్యలు తీసుకుంటామన్నారు. హైదరాబాద్ లో సింగరేణి తరపున ఒక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలన్న ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రతిపాదనకు చైర్మన్ సానుకూలంగా స్పందించారు. కార్మికులకు సొంత ఇంటి పథకం సాధ్యాసాధ్యాలపై ఒక కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు (ఈ అండ్ ఎం), ఎల్.వి.సూర్యనారాయణ (ఆపరేషన్స్), కె.వెంకటేశ్వర్లు(పి అండ్ పి), ఈడీ(కోల్ మూమెంట్) ఎస్ డి.ఎం.సుభానీ, జీఎం(పర్సనల్) ఐఆర్, పీఎం కవితా నాయుడు, జీఎంలు పాల్గొన్నారు. గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, జనరల్ సెక్రెటరీ రాజ్ కుమార్ తో పాటు వివిధ ఏరియా నుండి హాజరైన గుర్తింపు కార్మిక సంఘం ప్రతినిధులు అనేక ఉత్పత్తి సంబంధ సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకువచ్చారు.

సంస్థ చైర్మన్ పని విధానానికి ప్రశంసలు .

ఈ సమావేశంలో పాల్గొన్న కార్మిక నాయకులు కొందరు మాట్లాడుతూ.. సంస్థ చైర్మన్ ఎన్. బలరామ్ ఎంతో సాదాసీదాగా కార్మికులతో కలిసిపోయి వారి సమస్యలు తెలుసుకోవడంపై హర్షం వ్యక్తం చేశారు. ఆయన ఒక చైర్మన్ గా కంటే కార్మిక నాయకునిగా కార్మికుల్లో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్నారన్నారు.. గతంలో కార్మికులు చైర్మన్ ని కలవడం అనేది ఎంతో అసాధ్యంగా ఉండేదని, అయితే ఎన్.బలరామ్ ను అందరూ కలుసుకునే అవకాశం కలుగుతుందన్నారు. ఆయన నిర్వహించిన చైతన్య యాత్రలో కార్మికులు నుండి అనేక సలహాలను ఆయన స్వయంగా విన్నారని, వీటిని పరిగణనలోకి తీసుకోవాలన్నారు.

## శుద్ధ అష్టమి సందర్భంగా శ్రీ దత్తాత్రేయ సాయినాథ బాల ఆలయంలో ప్రత్యేక పూజలు



శివంపేట్,07 మార్చి (పబ్లిక్ న్యూస్):శివంపేట మండలం గూడూరు గ్రామంలోని శ్రీ గురు పీఠం ఫౌండర్ అండ్ చైర్మన్ హైకోర్టు సీనియర్ న్యాయవాది ప్రముఖ సంఘ సేవకులు పెద్దగొని జిన్నారం శివకుమార్ గౌడ్ రమాదేవి దంపతుల ఆధ్వర్యంలో శ్రీ గురు పీఠంలో పాల్గొన శుద్ధ అష్టమి సందర్భంగా శ్రీ దత్తాత్రేయ సాయినాథ బాల ఆలయంలో పురుష సూక్త శ్రీ సూక్త అభిషేకపూర్వక షోడ శోపచార మహా పూజ చేయడం జరిగింది . అనంతరం అగ్ని ప్రతిష్ట శ్రీ మహాగణపతి అధర్వ శీర్ష హోమము. మన్యుసూక్త పురుష సూక్త శ్రీ సూక్తహవనము. శ్రీ దత్తాత్రేయ మూల మంత్ర త్రిశతి హోమము. శ్రీ సాయినాథ మూల మంత్ర హోమము పూర్ణాహుతి మంగళ నీరాజనం మంత్రపుష్పం అర్చకులు వామన్ శర్మ, వంశీకృష్ణ సంతోష్ శర్మ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు . భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.

ఈ కార్యక్రమంలో శ్రీ భగలాముఖి శక్తిపీఠం స్థలదాత పబ్బరమేష్ గుప్తా ,శివంపేట మండల సంఘ సేవకులు, తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త, మాజీ జెడ్పిటిసి ఉమా లక్ష్మీకాంతం,శివంపేట గ్రామ మాజీ సర్పంచ్, పత్రాల శ్రీనివాస్ గౌడ్, బీసీ రాష్ట్ర నాయకులు బండారి గంగాధర్, మండల బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు కొత్తపేట యాదగౌడ్, గూడూరు గ్రామ మాజీ సర్పంచ్, స్వరాజ్యలక్ష్మి శ్రీనివాస్ గౌడ్, అశోక్ సాదుల తదితరులు పాల్గొన్నారు

## ఆపద సమయంలో సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గోల్డ్ చెకింగ్ మిషన్ను ప్రారంభించిన సీఈఓ ఎం వి రావు



వరంగల్ ,07 మార్చి (పబ్లిక్ న్యూస్):వరంగల్ : ఆపద సమయంలో బంగారాన్ని బ్యాంకులో పెట్టుకొని త్వరగా డబ్బులు తీసుకునే కస్టమర్ల కోసం సువర్ణ అవకాశాన్ని సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కల్పిస్తుందని బ్యాంక్ సీఈఓ, మేనేజింగ్ డైరెక్టర్ ఏంవి రావు అన్నారు. శుక్రవారం వరంగల్ కొత్తవాడలోని సెంట్రల్ బ్యాంక్ అఫ్ ఇండియా బ్యాంకులో నూతన గోల్డ్ లోన్ మిషన్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బ్యాంకుకు వచ్చే కస్టమర్ల సౌకర్యం కోసం దేశంలో మొదటిసారిగా అది తెలంగాణలోనీ వరంగల్ లో ప్రథమంగా ప్రారంభించడం జరిగిందని, ఈ అవకాశాన్ని బ్యాంకులో గోల్డ్ పెట్టుకునే కస్టమర్ లు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా కోరారు. బ్యాంకు లో గోల్డ్ లోన్ కోసం వచ్చే కస్టమర్లు వెయిటింగ్ చేయకుండా .. అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. అనంతరము వరంగల్ బస్టాండ్ ఏరియాలోని ఎం కె నాయుడు హోటల్లో బ్యాంకు కస్టమర్ల సమావేశంలో ప్రత్యేకంగా పాల్గొని.. వివిధ పథకాలను ఈ సందర్భంగా ఆయన పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ లు వివేక్ కుమార్, ధారా సింగ్ నాయక్, రీజినల్ మేనేజర్ వి .కృష్ణమోహన్, బ్రాంచ్ మేనేజర్ గోపీనాయక్, మహిళా సంఘాల ప్రతినిధులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# పదో తరగతి విద్యార్థులకు గుడ్ న్యూస్..

## - ఉచితంగా బస్సు ప్రయాణం..
## -అయితే ఒక్క కండీషన్!



ఏపీలో పదో తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు ఏపీఎస్ఆర్టీసీ శుభవార్త వినిపించింది. పదో తరగతి విద్యార్థులకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించనుంది. మార్చి 17వ తేదీ నుంచి ఏపీలో పదవ తరగతి పరీక్షలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో మార్చి 17 నుంచి మార్చి 31వ తేదీ వరకూ పల్లెవెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ ఆర్డినరీ బస్సుల్లో పదో తరగతి విద్యార్థులకు ఉచిత బస్సు ప్రయాణ అవకాశం కల్పించనున్నారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసిన ఏపీఎస్ఆర్టీసీ యాజమాన్యం.. సిబ్బందికి పలు సూచనలు కూడా చేసింది.

ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం 649884 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయనున్నారు. వీరి కోసం 3450 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో పదో తరగతి విద్యార్థుల సౌలభ్యం కోసం ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నట్లు ఏపీఎస్ఆర్టీసీ తెలిపింది. పదో తరగతి విద్యార్థుల వద్ద బస్ పాస్ లేకపోయినా కూడా హాల్‌టికెట్ చూసి పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ ఆర్డినరీ బస్సుల్లో ఉచితంగా ఎక్కించుకోవాలని సిబ్బందిని ఆదేశించింది. అయితే ఈ ఉచిత బస్సు ప్రయాణం అవకాశం కేవలం పరీక్షలు ఉన్న రోజుల్లో మాత్రమే ఉంటుందని తెలిపింది. సెలవు రోజుల్లోనూ పరీక్షలు ఉంటే విద్యార్థులను బస్సుల్లోకి ఉచితంగా అనుమతించాలని పేర్కొంది. జిల్లా విద్యా శాఖ అధికారులు కూడా విద్యార్థుల సౌలభ్యం కోసం తగినన్ని బస్సులు నడిపేలా ఆర్టీసీ అధికారులతో సంప్రదింపులు చేసుకోవాలని సూచించింది.

మరోవైపు పదో తరగతి విద్యార్థుల కోసం ఏపీ ప్రభుత్వం ఇప్పటికే వాట్సాప్ ద్వారా హాల్‌టికెట్లు డౌన్ లోడ్ చేసుకునే వీలు కల్పించింది. మరోవైపు పరీక్షల నిర్వహణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మంత్రి నారా లోకేష్ ఇప్పటికే జిల్లాల కలెక్టర్లకు కీలక సూచనలు చేశారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. తాజాగా పదో తరగతి విద్యార్థులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తూ ఏపీఎస్ఆర్టీసీ నిర్ణయం తీసుకోవటంతో విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి హర్షం వ్యక్తమవుతోంది.

# లిక్కర్ షాపుల్లో వారికీ కోటా..


## ఏపీ కేబినెట్ కీలక నిర్ణయాలు..

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన శుక్రవారం ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ సమావేశం జరిగింది. సచివాలయంలో జరిగిన ఈ మంత్రివర్గ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పలు అంశాలపై చర్చించిన ఏపీ కేబినెట్.. 14 ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ, వైద్యారోగ్యశాఖకు సంబంధించిన ప్రతిపాదనలకు ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పంచాయతీరాజ్ , గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి డీపీవోల కేడర్ క్రమబద్ధీకరణకు ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపింది. డీపీవోలు నేరుగా రిపోర్టు చేసేలా కేడర్‌లో మార్పులపై నిర్ణయం తీసుకుంది. అలాగే ప్రైవేటు వర్సిటీల చట్టసవరణ బిల్లుకు సంబంధించి ఉన్నత విద్యాశాఖ చేసిన ప్రతిపాదనలకు ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపింది.

మరోవైపు సీఎం నారా చంద్రబాబు నాయుడు సొంత నియోజకవర్గం కుప్పంలో డిజిటల్ నెర్వ్ సెంటర్ ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనలకు ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అలాగే 372 సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టుల భర్తీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. విశాఖపట్నం సీతంపేటలో ఎంఎస్ఎంఈ పార్క్‌కు ఉచితంగా భూమి కేటాయించాలని నిర్ణయించారు. రాజమండ్రిలో అగ్రికల్చర్ కాలేజీకి ఉచితంగా భూమి కేటాయించాలనే ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది. అలాగే పాత రైల్వే హ్యావలాక్ బ్రిడ్జి అభివృద్ధికి 116 ఎకరాలు కేటాయించాలని నిర్ణయించారు. వీటితో పాటుగా లిక్కర్ షాపుల్లో సొండి కులాలకు నాలుగు షాపులు కేటాయించాలని మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించారు.

### వాచ్‌మెన్ రంగన్న మరణం.. ఏపీ కేబినెట్‌లో చర్చ

మరోవైపు ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ సమావేశం పూర్తి అయిన తర్వాత రాజకీయ అంశాలపై చంద్రబాబు మంత్రులతో చర్చించారు. ఈ సందర్భంగా వైఎస్ వివేకా హత్యకేసులో సాక్షి వాచ్‌మెన్ రంగన్న మృతిపై చర్చించారు. రంగన్న మృతి ముమ్మాటికీ అనుమానాస్పదమేనని ఈ సందర్భంగా చంద్రబాబు అభిప్రాయపడినట్లు తెలిసింది. అలాగే ఈ విషయం గురించి సుమారుగా గంటపాటు చర్చ జరిగింది. అలాగే వాచ్‌మెన్ రంగన్న మృతి వెనుక ఉన్న అనుమానాలను ఏపీ డీజీపీ.. మంత్రులకు వివరించారు. వైఎస్ వివేకా హత్య కేసులో ప్రధాన సాక్షిగా ఉన్న వాచ్ మెన్ రంగన్న ఇటీవల చనిపోయిన సంగతి తెలిసిందే. కడప రిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ వాచ్‌మెన్ రంగన్న చనిపోయారు.



# ఏపీకి మరో భారీ ప్రాజెక్టు..

## రూ. 49 వేలకోట్ల పెట్టుబడులకు ఒప్పందం..



ఆంధ్రప్రదేశ్‌కు మరో భారీ ప్రాజెక్టు రానుంది. ఏపీలో పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు టాటా సంస్థ ముందుకు వచ్చింది. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం టాటా రెన్యువబుల్ ఎనర్జీ మధ్య కీలక ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం ద్వారా పునరుత్పాదక ఇంధన రంగంలో రూ.49 వేల కోట్ల పెట్టుబడులు రానున్నాయి. 7000 మెగావాట్ల పునరుత్పాదక ఇంధనం ఉత్పత్తి లక్ష్యంగా సోలార్, విండ్, హైబ్రిడ్ ప్రాజెక్టులలో పెట్టబడులు పెట్టనున్నారు. అలాగే ఈ పెట్టుబడుల ద్వారా 7 లక్షల 50 వేల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు దక్కనున్నాయి. ఈ విషయాన్ని ఏపీ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఎక్స్ వేదికగా వెల్లడించారు.

"ఆంధ్రప్రదేశ్‌లో క్లీన్ ఎనర్జీ భవిష్యత్తుకు కీలక ముందడుగు. 49 వేల కోట్ల రూపాయల పెట్టుబడితో 7000 మెగావాట్ల పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి కోసం

టాటా పవర్ సంస్థతో భాగస్వామ్యం కావటం ఆనందంగా ఉంది.. దీని ద్వారా 7.5 లక్షల ఉద్యోగాల సృష్టి జరుగుతుంది. అలాగే మన ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తుంది. ఆంధ్రప్రదేశ్ 160 గిగా వాట్ల క్లీన్ ఎనర్జీ లక్ష్య సాధనలో ఉపయోగపడుతుంది. ఆంధ్రప్రదేశ్‌పై నమ్మకంతో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చిన టాటా సంస్థకు ధన్యవాదాలు" అంటూ నారా లోకేష్ ట్వీట్ చేశారు.

మరోవైపు పునరుత్పాదక ఇంధన రంగంలో వచ్చే అయిదేళ్లలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించాలని ఏపీ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఆ మేరకు క్లీన్ ఎనర్జీ పాలసీని తీసుకువచ్చింది. అలాగే అనకాపల్లి జిల్లాలో ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్ ఏర్పాటు చేస్తున్న సంగతి తెలిసిందే. లక్షా 85 వేల కోట్ల పెట్టుబడితో అచ్యుతాపురం మండలం పూడిమడకలో దీనిని ఏర్పాటు చేస్తున్నారు.

1,200 ఎకరాల్లో ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా ఈ ప్రాజెక్టుకు ఇప్పటికే శంకుస్థాపన జరిగింది. 2030 నాటికి ఏటా 5 మిలియన్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తే లక్ష్యంగా ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ హబ్ ఏర్పాటు చేస్తున్నారు, అలాగే ఇటీవలే ఏపీలో తొలి గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్ ఏర్పాటైన సంగతి తెలిసిందే. తిరుపతిలో రూ.1000 కోట్ల పెట్టుబడితో హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ సంస్థ ఈ ప్లాంట్ ఏర్పాటు చేసింది.

# ఏపీలో కొత్త జిల్లాల ఏర్పాటుపై మంత్రి కీలక ప్రకటన..




ఆంధ్రప్రదేశ్‌లో కొత్త జిల్లాల ఏర్పాటుపై గత కొంతకాలంగా చర్చ జరుగుతున్న సంగతి తెలిసిందే. 2022లో వైసీపీ ప్రభుత్వ హయాంలో నూతన జిల్లాల ఏర్పాటు చేపట్టారు. అయితే కొన్ని చోట్ల జిల్లా కేంద్రాల ఏర్పాటుపై అసంతృప్తులు, కొత్త డిమాండ్లు వినిపిస్తున్న నేపథ్యంలో టీడీపీ కూటమి సర్కారు జిల్లాల పునర్వవస్థీకరణ చేపడుతుందనే ప్రచారం జరిగింది. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్‌లో కొత్త జిల్లాల ఏర్పాటుపై ప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది. ఇప్పట్లో కొత్త జిల్లాల ఏర్పాటు ఉండదని, జిల్లాల పునర్వ్యవస్థీకరణ ప్రతిపాదనేదీ లేదని ఏపీ రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ క్లారిటీ ఇచ్చారు. జిల్లాల పునర్వవస్థీకరణపై శాసనమండలిలో ఎమ్మెల్సీలు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం ఇచ్చారు. ఈ క్రమంలోనే జిల్లాల పునర్వవస్థీకరణ ప్రతిపాదనలు ఏవీ ప్రభుత్వం వద్ద లేవని మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పష్టత ఇచ్చారు.


ఈ క్రమంలోనే వైసీపీ హయాంలో చేపట్టిన జిల్లాల పునర్వవస్థీకరణపై మంత్రి అనగాని విమర్శలు చేశారు. అప్పటి వైసీపీ ప్రభుత్వం మంత్రివర్గ సమావేశంలో కూడా చర్చించకుండా పునర్వవస్థీకరణ చేపట్టిందని ఆరోపించారు. తొందరపాటుతో, అశాస్త్రీయంగా జిల్లాల విభజన చేశారని ఆరోపించారు. ప్రజా ప్రతినిధులతో చర్చించకుండా నిర్ణయం తీసుకోవటంతో గందరగోళం ఏర్పడిందని వైసీపీ ప్రభుత్వ తీరును తప్పుబట్టారు. పలుచోట్ల జిల్లాలు, మండలాలను అస్తవ్యస్తంగా విభజించారన్న మంత్రి అనగాని సత్యప్రసాద్.. జిల్లా కలెక్టరేట్లలో మౌలిక వసతులు లేవని, ఉద్యోగులను నియమించలేదని విమర్శించారు.

మరోవైపు బాపట్ల, చీరాల, రేపల్లె అనే మూడు రెవెన్యూ డివిజన్లను సవరించి, అద్దంకి కేంద్రంగా కొత్త రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని.. అలాగే మడకశిరను కొత్త రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనలు ప్రభుత్వం పరిశీలనలో ఉన్నాయని మంత్రి శాసనమండలిలో వివరించారు. ఎమ్మిగనూర్, ఉదయగిరిలను రెవెన్యూ డివిజన్లు చేయాలని స్థానిక ఎమ్మెల్యేలు కోరినట్లు మంత్రి అనగాని సత్యప్రసాద్ శాసనమండలి దృష్టికి తెచ్చారు.

మరోవైపు మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రకటనతో.. నూతన జిల్లాల ఏర్పాటుపై ప్రభుత్వ వైఖరి వెల్లడైంది. దీనితో పాటుగా కొత్తగా మరో మూడు జిల్లాలు ఏర్పాటు చేస్తారనే ప్రచారానికి తెరపడినట్లుగా భావించవచ్చు. శ్రీసత్యసాయి జిల్లాలోని హిందూపురం కేంద్రంగా జిల్లా ఏర్పాటు, అలాగే అల్లూరి సీతారామరాజు జిల్లా నుంచి రంపచోడవరం, ఇతర ప్రాంతాలను వేరుచేసి కొత్త జిల్లా, మార్కాపురాన్ని ప్రత్యేక జిల్లాగా చేయాలనే డిమాండ్లు వినిపిస్తుండగా.. జిల్లాల ఏర్పాటుపై మండలిలో మంత్రి అనగాని చేసిన ప్రకటన ప్రాధాన్యం సంతరించుకుంది.



# హైదరాబాద్‌లో మరో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది.



హైదరాబాద్ ఓఆర్ఆర్ మీద జరిగిన రోడ్డు ప్రమాదంలో టీకేఆర్ విద్యాసంస్థల అధినేత, మాజీ మేయర్ తీగల కృష్ణారెడ్డి మనవడు మృతి చెందాడు. హైదరాబాద్–ముసారాంబాగ్ బీఆర్ఎస్ మాజీ కార్పొరేటర్ తీగల సునరిత రెడ్డి కుమారుడు కనిష్క్ రెడ్డి(19) రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. హైదరాబాద్ శివారులోని గొల్లపల్లి కలాన్ వద్ద ఓఆర్ఆర్‌పై వేగంగా వచ్చిన కారు.. ముందున్న లారీని ఢీకొట్టటంతో ఈ ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న కనిష్క్ రెడ్డి తీవ్రంగా గాయపడ్డాడు. వాహనదారులు స్పందించి హుటాహుటిన ఆస్పత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ మృతి చెందాడు. ప్రమాదానికి సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

టీకేఆర్ విద్యాసంస్థల ఛైర్మన్‌గా ఉన్న తీగల కృష్ణారెడ్డి.. 1983లో ఎన్టీఆర్ పిలుపుమేరకు తెలుగు దేశం పార్టీలో చేరారు. 2002 నుంచి 2007 వరకు హైదరాబాద్ మేయర్‌గా పనిచేశారు. 2014 నుండి 2018 వరకు మహేశ్వరం నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా కూడా పనిచేశారు. తెలుగుదేశం పార్టీలో నుంచి బీఆర్ఎస్ పార్టీలో చేరిన తీగల.. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో చేరారు.

కోమటిరెడ్డి వెంకట రెడ్డి కుమారుడు..

అయితే.. గతంలోనూ చాలా మంది ప్రముఖుల వారసులు ఇలా రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు వదలటం బాధాకరం. ప్రస్తుతం తెలంగాణ మంత్రిగా ఉన్న కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కుమారుడు ప్రతీక్ రెడ్డి కూడా కారు ప్రమాదంలోనే మృతి చెందారు. 2011 డిసెంబర్ 20న.. కారులో స్నేహితులతో కలిసి అతివేగంగా ప్రయాణిస్తున్న సమయంలో మెదక్ జిల్లా కొల్లూరు వద్ద ఔటర్ రింగు రోడ్డుకు సమీపంలో రోడ్డుకు అడ్డుగా వచ్చిన గొర్రెల కాపరిని తప్పించబోయి డివైడర్‌ను ఢీకొట్టటంతో ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో ప్రతీక్ రెడ్డితో పాటు కారులో మరో ఇద్దరు కూడా మృత్యువాత పడటం బాధాకరం.

నారాయణ కుమారుడు..మరోవైపు.. ఏపీ మంత్రి నారాయణ కుమారుడు నిషిత్ కూడా కారు ప్రమాదంలోనే మరణించటం గమనార్హం. 2017 మే 10వ తేదీన తెల్లవారుజామున నిషిత్ తన స్నేహితునితో కలిసి కారులో అతివేగంగా వెళ్తూ.. ఒక్కసారిగా అదుపుతప్పి జూబ్లిహిల్స్ రోడ్ నెంబర్ 36 వద్ద మెట్రో పిల్లర్‌కు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నిషిత్‌తో పాటు అతని స్నేహితుడు తీవ్రంగా గాయపడగా.. ఇద్దరిని హుటాహుటిన ఆస్పత్రికి తరలించగా.. అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు తేల్చారు.

పలు ప్రముఖుల కుమారులు కూడా..

మాజీ క్రికెట్ అజారుద్దీన్ కుమారుడు అయాజుద్దీన్ కూడా 19 ఏళ్ల వయసులోనే (2011లో) బైక్ ప్రమాదంలో మృతి చెందాడు. బైకు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి.. ఆరు రోజుల పాటు మృత్యువుతో పోరాడి చివరికి ప్రాణాలు వదిలాడు. మరోవైపు.. సిని నటులు కోటా శ్రీనివాస రావు, బాబు మోహన్ కుమారులు కూడా రోడ్డు ప్రమాదాల్లో మృతి చెందారు.

# ఐ ఎన్ టి యు సి కేజియం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్



భద్రాద్రి కొత్తగూడెం,07 మార్చి (పబ్లిక్ న్యూస్):కొత్తగూడెం గవర్నమెంట్ ఐటిఐ నందు అప్రెంటిషిప్ ల కోసం టాటా అడ్వాన్స్ సిస్టం హైదరాబాద్, మేధా సర్వో డ్రైవ్ హైదరాబాద్ ,ఎల్ అండ్ టి హైదరాబాద్, ఆర్ టి సి, బిఈ ఎల్ వంటి వివిధ కంపెనీలతో రుద్రంపూర్ ప్రభుత్వ ఐటిఐ లో అప్రెంటిస్షిప్ మేళా నిర్వహించనున్నట్లు ఐటిఐ ప్రిన్సిపాల్ తెలిపారు.ఐటిఐ ఫిట్టర్ ఎలక్ట్రిషన్, వెల్డర్, టర్నర్ ,మెషినిస్ట్, మోటార్ మెకానిక్ ,డీజిల్ మెకానిక్ అప్రెంటిషిప్ ట్రేడ్లలో ఎంపిక చేసి అప్రెంటిస్ షిప్ కి తీసుకుంటారు. ఉదయం 9 గంటలకు కొత్తగూడెం గవర్నమెంట్ ఐటిఐ వద్దకు, ఐటిఐ పాసై ఉండి అర్హత గల అభ్యర్థులు సర్టిఫికెట్స్, జిరాక్స్ సెట్, బయోడేటా ఫామ్, 6 ఫోటోలు వెంట తీసుకొని రావాలని తెలిపారు. ఈ అవకాశాన్ని సింగరేణి , పరిసర ప్రాంతాలతోపాటు, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగాఉన్న ఐటిఐ పాసైన పిల్లలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఐటిఐ నోడల్ ఆఫీసర్ రమేష్ తెలుపుతూ సింగరేణి లో గాని, గవర్నమెంట్ లో గాని, ప్రవేట్ కంపెనీస్ లో గాని అప్రెంటిషిప్ చేసిన అన్ని సమానమని తెలిపారు.ఈ సందర్భంగా ఐ టి ఐ నోడల్ ఆఫీసర్ రమేష్ ని కలిసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ ఐటిఐ అప్రెంటిషిప్ జరగనున్న ప్రక్రియ గురించి అడిగి తెలుసుకున్నారు.

# ఎల్లంపల్లి ప్రాజెక్టు ను సందర్శించిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ

పెద్దపల్లి 07 మార్చి (నేటి మాట):ప్రాజెక్టులో నిల్వ ఉన్న నీటి మట్టంతో పాటు ప్రాజెక్ట్ స్థితిగతులను అధికారులను అడిగి తెలుసుకున్న ఎంపీ, రానున్న వేసవి కాలంలో రైతులకు సాగు, త్రాగు నీటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు, దివంగత నేత మాజీ కేంద్ర మంత్రి కాకా వెంకట స్వామి అప్పటి ముఖ్యమంత్రి వై ఎస్ రాజశేఖర్ రెడ్డి తో కొట్లాడి ఎల్లంపల్లి ప్రాజెక్టును నిర్మించడం జరిగింది. కాకా ఆశయాలకు అనుగుణంగా నిర్మించిన ఎల్లంపల్లి ప్రాజెక్టు ద్వారా ఆయన కల సహాకారం అయినందుకు సంతోషంగా ఉంది కాళేశ్వరం ప్రాజెక్టులో ఉన్న లోపాలను కప్పిపుచ్చేందుకు కె టి ఆర్, బి ఆర్ ఎస్ నాయకులు ఎగతాళిగా మాట్లాడుతున్నారు.వేలకోట్ల రూపాయలు ఖర్చు చేసి నిర్మించిన కాళేశ్వరం పనికి రాకుండా పోయింది. ఇప్పుడు ఎల్లంపల్లి ప్రాజెక్టు తెలంగాణకు గుండెకాయల మారింది. ఎల్లంపల్లి నీరే తెలంగాణకు వరప్రదాయిని కాళేశ్వరం ప్రాజెక్టుతో సంబంధం లేకుండా కాకా ఆశయాలకు అనుగుణంగా నిర్మించిన ఎల్లంపల్లి ప్రాజెక్టు ద్వారా సాగు తాగునీరు అందించడం జరుగుతుంది.

# మహిళలను ఆసక్తి ఉన్న రంగాల్లో ప్రోత్సహిస్తే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారు,ప్రముఖ బ్యాట్మెంటన్ క్రీడాకారిని, అర్జున అవార్డు గ్రహీత గుత్తా జ్వాల.




వికారాబాద్,07 మార్చి (పబ్లిక్ న్యూస్): అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ లో టీజీఓ జిల్లా కమిటీ, మహిళా, శిశు, దివ్యాంగ వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలను నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసే సమావేశానికి ప్రముఖ బ్యాట్మెంటన్ క్రీడాకారిని, అర్జున అవార్డు గ్రహీత గుత్తా జ్వాల ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ... మహిళలు సమాజం పట్ల అవగాహనతోపాటు తమ హక్కులపై కూడా అవగాహన కలిగి ఉండాలన్నారు. మహిళలు విద్యను అభ్యసించడంతోపాటు ఆత్మవిశ్వాసంతో సమాజంలో ముందుకు వెళ్లాలని ఆమె తెలిపారు. సామాజిక మాధ్యమాల వల్ల మంచి చెడులను గ్రహిస్తూ సమాజంలో తోటి వారిని, కుటుంబాలలో మంచి మార్పులు తీసుకొచ్చే విధంగా మెసలుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆమె అన్నారు. అమ్మాయి, అబ్బాయి అనే తేడా లేకుండా చిన్ననాటి నుండి అమ్మాయిలను ప్రోత్సహించాలని ఆమె హితవు పలికారు.




జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ,నా జీవితంలో మొదటి గురువు తన తల్లి అన్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో రూపొందించిన విధంగా సమాజంలో అసమానతలకు గురికాకుండా, మహిళలను సమాన దృష్టితో చూడాలని కలెక్టర్ తెలిపారు. మగవారి విజయం వెనక మహిళల సహకారం తప్పక ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా యంత్రాంగంలో మహిళా ఉద్యోగులు తమకు అప్పజెప్పిన పనులను సక్రమంగా నిర్వహిస్తున్నారని, వారి విధిపట్ల ఉన్న అంకితభావానికి గర్విస్తున్నానని కలెక్టర్ పేర్కొన్నారు.

జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ లో రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ సాయి చౌదరి, వైస్ చైర్మన్ డాక్టర్ సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. రక్తదానం చేసిన వారిలో కలెక్టర్ సిసి నరేందర్, డిపిఆర్ఓ సిబ్బంది సతీష్ కుమార్ లతో పాటుగా వివిధ శాఖలకు సంబంధించిన సిబ్బంది పాల్గొన్నారు.

బొంరాస్ పేట్ ఆశ్రమ పాఠశాల మహిళల ఉపాధ్యాయులు చేసిన బంజార నృత్యం, భరత నాట్యం చూపరులను ఎంతగానో ఆకట్టుకుంది.

మహిళా దినోత్సవ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, సిడబ్ల్యుసి చైర్ పర్సన్ వెంకటేష్, డిపిఓ జయసుధ, డిపిఆర్ఓ చెన్నమ్మ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అనంతరం క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మహిళా క్రీడాకారులకు, కలెక్టరేట్, మున్సిపల్, రెవెన్యూ, విద్య, వైద్య, పోలీస్ మహిళా సిబ్బంది, అంగన్వాడి, మహిళా సంఘాల సభ్యులకు బహుమతులను అంద జేశారు. కలెక్టరేట్ లో నిర్వహించిన రంగోలి, మ్యూజికల్ చైర్, చెస్ పోటీలో పాల్గొన్న

విజేతలకు బహుమతులు, రక్తదానం చేసిన సిబ్బందికి అతిధుల చేతుల మీదుగా ప్రశంస పత్రాలను అందజేశారు.

# ఆశావర్కర్‌పై అత్యాచారం చేసిన దుండగుడిని కఠినంగా శిక్షించాలి

**ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయ్యాలి,**

**పోలీసులు నిర్లక్ష్యం వీడాలి**

**కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య డిమాండ్.**



వికారాబాద్,07 మార్చి (పబ్లిక్ న్యూస్):దళిత ఆశా వర్కర్ పై అత్యాచారం జరిగి 9 రోజులు గడిచినప్పటికీ పోలీసులు ఏమాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని, తక్షణమే అత్యాచారం చేసిన ఆ నిందితున్ని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా కమిటీ రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారులను డిమాండ్ చేసింది శుక్రవారం కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి

ఉప్పలి మల్కయ్య ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్బంగాఉప్పలి మల్కయ్య మాట్లాడుతూ జగిత్యాల జిల్లా రాయికల్‌లో దళిత ఆశావర్కర్ గత నెల 27న శివరాత్రి రోజు డ్యూటీ పూర్తిచేసుకొని ఇంటికి తిరిగి వెళ్తుండగా,ఒక కామాందుడు దౌర్జన్యం చేసి,బెదిరించి అత్యాచారానికి పాల్పడ్డాడని చెప్పారు ఘటన జరిగి వారం రోజులవుతున్నప్పటికి పోలీసులు ఇప్పటి వరకు అరెస్టు చేయలేదన్నారు తక్షణమే నిందితునిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పోలీసుల నిర్లక్ష్యం వహించడం సరికాదన్నారు ప్రభుత్వం కఠినంగా వ్యవహరించకపోవడంతో ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని చెప్పారు ఇలాంటి ఘటనలను సహించవద్దన్నారు పునరావృతం కాకుండా ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరించి, చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని,మహిళల రక్షణకోసం తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.దళిత ఆశా వర్కర్ కు మెరుగైన వైద్యం చేయించాలని ఆయన డిమాండ్ చేశారు.ఆ నిందితుడిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ నమోదు చేసి ఆమె కుటుంబానికి పరిహారం అందజేయాలని డిమాండ్ చేశారు పోలీస్ యంత్రాంగం నిందితునికి అండగా ఉండి, బాధితురాలికి అన్యాయం చేసే వైఖరి అవలంభిస్తున్నట్టు కనపడుతుందన్నారు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీస్ అధికారుల మీద చట్టపరంగా చర్యలు తీసుకోవాలి. ఫాస్ట్‌ట్రాక్ కోర్టును ఏర్పాటు చేసి నిందితున్ని కఠినంగా శిక్షించాలి.బాధితురాలికి సరైన వైద్యం అందించాలని, ఇంటి స్థలం ఇచ్చి,ఇల్లు నిర్మించి ఇవ్వాలని,ప్రభుత్వ ఉద్యోగం, ఇతర ఆర్థిక సహాయ సహకారాలు అందించాలని కేవీపీఎస్ డిమాండ్ చేసింది ఈ అత్యాచార సంఘటనపై నిర్లక్ష్యం వహించిన స్థానిక పోలీసులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు ఈ సంఘటనను పౌర సమాజం తీవ్రంగా ఖండించాలని,రాష్ట్రంలో మరో సంఘటన జరగకుండా చూడాలని కెవిపిఎస్ విజ్ఞప్తి చేసింది.

# కొత్త ట్రెండ్ను సృష్టించబోతున్న ‘వెరోనిక..

**కొత్తగూడెం ప్రజలకు అందుబాటులో ఆధునాతన వేడుకల వేదిక**

**వెరోనిక... వేదికను ప్రారంభించిన డీఎస్పీ రెహామాన్**




భద్రాద్రి కొత్తగూడెం ,07 మార్చి (క్రాంతి న్యూస్ ): మహానగరాల్లో ఉండే కొత్త ట్రెండ్.. ఇప్పుడు కొత్తగూడెంకు వచ్చేసింది.... అధునాతన పద్ధతిలో వేడుకలు నిర్వహించుకునే వారికి... ఓ కొత్త అనుభూతిని కలిగించేందుకు... తమ వేడుకను మదిలో ఎప్పటికీ గుర్తుండిపోయే విధంగా ఒక కొత్త వేదిక కొత్తగూడెం వాసులను పలకరించింది. కొత్తగూడెం బస్టాండ్ సెంటర్లోని మధువన్ హెూటల్ ఎదురుగా, శ్రీరామా మెస్ లైన్లో నూతనంగా వెరోనిక సెలబ్రేషన్ థియేటర్ను ఏర్పాటు చేశారు. గురువారం కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ చేతులమీదుగా ఈ సెలబ్రేషన్ థియేటర్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పుట్టినరోజు వేడుకలు, పెళ్లిరోజు వేడుకలు, ఏదైనా ప్రైవేట్ మీటింగ్లు నిర్వహించుకునే వారికి ఇదొక మంచి వేదిక అని అన్నారు. అకేషన్కు తగ్గట్టుగా అలంకరణలు చేస్తూ అందరి మదిని దోచుకోవాలని అన్నారు. పెద్ద పెద్ద పట్టణాలు, నగరాల్లో ఇలాంటి





సెలబ్రేషన్ థియేటర్లు ఉండటం మనకు తెలుసునని, కానీ కొత్తగూడెంలో ఏర్పాటు చేయడం అభినందనీయమని ప్రొఫైటర్ వీరాచారిని అభినందించారు. అందరికీ అందుబాటు ధరల్లో నిర్వహిస్తూ అందరి మన్ననలు పొందుతూ అనతి కాలంలోనే అత్యున్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.

# అధిక ఉత్పత్తి, ఆధునిక రక్షణ సాంకేతికతలో ఆస్ట్రేలియాతో ముందడుగు

**ఆస్ట్రేలియా కంపెనీల ప్రతినిధులతో సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్**

భద్రాద్రి కొత్తగూడెం ,07 మార్చి (క్రాంతి న్యూస్ ):బొగ్గు మైనింగ్ లో అధికోత్పత్తి, యంత్రాలు, ఆధునిక రక్షణ



సాంకేతికతలో ఆస్ట్రేలియా కంపెనీలతో ముందడుగు వేస్తామని సింగరేణి సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ తెలిపారు. హైదరాబాద్ సింగరేణి భవన్ లో శుక్రవారం సాయంత్రం జరిగిన 13 ఆస్ట్రేలియా కంపెనీల ప్రతినిధులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణి సంస్థ రానున్న కాలంలో 100 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని లక్ష్యంగా పెట్టుకుని ముందుకు సాగుతోందని, కనుక భారీ ఖనిజ ఉత్పత్తి యంత్రాలను, అత్యాధునిక రక్షణ, భద్రత వ్యవస్థలను సింగరేణి సమకూర్చుకునే ఉద్దేశంతో ఉందన్నారు. అలాగే సోలార్ విద్యుత్తు ఉత్పాదనను కంపెనీ భారీగా పెంచే ఆలోచన చేస్తుందని, విద్యుత్తును నిల్వ ఉంచుకునే బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టంలకు కూడా తమ వద్ద అవకాశం ఉంటుంది అన్నారు. ఇంకా సింగరేణి సంస్థ చేపట్టనున్న పలు వ్యాపార విస్తరణ చర్యలను కూడా ఆయన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ వ్యాపార విస్తరణ చర్యలకు అవసరమైన యంత్రాలు, వ్యవస్థల ఏర్పాటుకు ఆస్ట్రేలియన్ కంపెనీలు సహకరించవచ్చని సూచించారు. ఆస్ట్రేలియా కంపెనీల ఉత్పత్తులను పరిశీలించి మేలైన, లాభదాయకమైన వాటికి అవకాశం ఇవ్వటం జరుగుతుందన్నారు.

లాంగ్ వాల్ టెక్నాలజీ, ఇతర సాంకేతికతల్లో, ఓపెన్ కాస్ట్ గనుల్లో ఓబీ బొగ్గు తవ్వకాన్ని మరింత సమర్ధంగా నిర్వహించేందుకు, ఉత్పాదకత పెంచేందుకు అవకాశం ఉన్న యంత్ర పరిజ్ఞానం అవసరమై ఉందన్నారు అలాగే మెరుగైన డంపుల భద్రత, సమాచార వ్యవస్థలకు కూడా తమ వద్ద అవకాశం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సింగరేణి సంస్థ విదేశాల్లో ఖనిజాల ఉత్పత్తికి సిద్ధంగా ఉందని, ముఖ్యంగా కీలక ఖనిజాలను ఉత్పత్తి చేయడానికి లాభసాటి భాగస్వామ్యాన్ని సింగరేణి కోరుకుంటుందని తెలియజేశారు. ఆస్ట్రేలియా దేశం నుంచి విచ్చేసిన 13 కంపెనీల ప్రతినిధులు తమ తమ ఉత్పత్తులను సాంకేతికతలను గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. సింగరేణి సంస్థ తరఫున సీఎండీ ఎన్.బలరామ్ తో పాటు డైరెక్టర్ (ఈ అండ్ ఎం) డి.సత్యనారాయణ రావు, డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్.వి.సూర్యనారాయణ, డైరెక్టర్ (పి అండ్ పి) కె. వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్, జీఎం కో–ఆర్డినేషన్ ఎస్డిఎం సుభాని, జీఎం (సిపిపి) మనోహర్, ఒరిసెంట్, విల్సన్ మైనింగ్ సర్వీసెస్, మైన్సైట్, డీటీఎన్ ఏసియా పసిఫిక్, ఆర్ ఎం ఈ గ్లోబల్, మినరల్ టెక్నాలజీస్, తదితర కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# నారింజ పండు తొక్కలతో ఇన్ని లాభాలా..?

హెల్త్ న్యూస్,07 మార్చి (క్రాంతి న్యూస్ ): నారింజ పండ్లను తినడం వల్ల ఎన్ని అద్భుతమైన ప్రయోజనాలు కలుగుతాయో అందరికీ తెలిసిందే. నారింజ పండ్లను తింటే శరీరం విటమిన్ డిని తయారు చేసుకుంటుంది. అలాగే విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా లభిస్తాయి. ఇవి చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. క్యాన్సర్ కణాలు వృద్ధి చెందకుండా చూస్తాయి. నారింజ పండ్లను తినడం వల్ల జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. అజీర్తి, గ్యాస్, కడుపు ఉబ్బరం, మలబద్దకం నుంచి ఉపశమనం పొందవచ్చు. అయితే నారింజ పండ్లే కాదు వీటి తొక్క కూడా మనకు అనేక విధాలుగా ఉపయోగపడుతుంది. ఇకపై మీరు ఎప్పుడు నారింజ పండ్లను తిన్నా తొక్కను పడేయకండి. దాంతో అనేక ప్రయోజనాలను పొందవచ్చు.



### మలబద్దకాన్ని తగ్గిస్తుంది..

నారింజ పండు కన్నా దాని తొక్కలోనే విటమిన్ సి అధికంగా ఉంటుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. దానిమ్మ పండ్ల తొక్కను వేసి తయారు చేసిన నీళ్లను తాగితే ఇమ్యూనిటీ పెరుగుతుంది. రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. దీంతో దగ్గు, జలుబు వంటి శ్వాసకోశ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. నారింజ పండు తొక్కలో అనేక పోషకాలు ఉంటాయి. ముఖ్యంగా ఈ తొక్కలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది మన జీర్ణ వ్యవస్థకు ఎంతో మేలు చేస్తుంది. మలబద్దకం రాకుండా చూస్తుంది. జీర్ణాశయం, పేగులను ప్రశాంతంగా ఉంచుతుంది. దీంతో పొట్టలో కలిగే అసౌకర్యం తగ్గుతుంది. అలాగే జీర్ణవ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది జీర్ణ సమస్యలను రాకుండా చూస్తుంది.

### అధిక బరువు తగ్గుతారు..

అధిక బరువు తగ్గాలని చూస్తున్నవారికి నారింజ పండు తొక్కలు ఎంతో మేలు చేస్తాయి. ఈ తొక్కలను వేసి మరిగించిన నీళ్లను తాగుతుంటే శరీరంలోని కొవ్వు కరిగిపోతుంది. కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గుతాయి. దీంతో బరువును ఆరోగ్యకరమైన రీతిలో తగ్గించుకోవచ్చు. ఎన్ని ప్రయత్నాలు చేసినా బరువు తగ్గడం లేదని విచారించే వారు ఒక్కసారి ఈ చిట్కాను ప్రయత్నించి చూడండి. కచ్చితంగా బరువు తగ్గుతారు. నారింజ పండు తొక్కలు అరోమా థెరపీగా కూడా పనిచేస్తాయి. ఈ తొక్కలను వాసన పీలుస్తుంటే ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మైండ్ రిలాక్స్ అవుతుంది. రాత్రి పూట వీటి వాసనను పీలిస్తే మైండ్ రిలాక్స్ అయి నిద్ర త్వరగా పడుతుంది. గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి తగ్గుతుంది.

### ఇంటి శుభ్రతకు..

నారింజ పండు తొక్కలతో మన ఇంటిని సైతం శుభ్రం చేసుకోవచ్చు. ఈ తొక్కలను మిక్సీలో వేసి పేస్ట్‌లా చేసి రసం తీయాలి. అందులో కాస్త వెనిగర్ కలిపి ఆ మిశ్రమాన్ని బాటిల్‌లో పోసి స్ప్రే చేస్తుంటే ఎలాంటి మరకలు అయినా సరే పోతాయి. ముఖ్యంగా కిచెన్ బండపై పడిన మరకలను ఇలా సులభంగా వదలగొట్టవచ్చు. సింక్ మీద ఈ స్ప్రే చేస్తుంటే దుర్వాసన రాకుండా ఉంటుంది. నారింజ పండు తొక్కలను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లలో కాస్త తేనె కలిపి తాగవచ్చు. ఇది మీరు రోజూ తాగే టీ లేదా కాఫీకి చక్కని ప్రత్యామ్నాయం అవుతుంది. దీంతో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. నారింజ పండు తొక్కలను ఎండబెట్టి పొడిగా చేసి కూడా ఉపయోగించవచ్చు. ఇలా ఈ తొక్కలతో అనేక ప్రయోజనాలను పొందవచ్చు.

# ఈ లక్షణాలు కనిపిస్తే ప్రోటీన్ల లోపం ఉందేమో చెక్ చేసుకోండి..!

హెల్త్ న్యూస్,07 మార్చి (క్రాంతి న్యూస్ ): మన శరీరానికి స్థూల పోషకాలు, సూక్ష్మ పోషకాలు రెండూ అవసరం అన్న విషయం విదితమే. ఈ క్రమంలోనే ప్రోటీన్లు స్థూల పోషకాల కిందకు వస్తాయి. అంటే ప్రోటీన్లను మనం నిత్యం ఎక్కువ మొత్తంలో తీసుకోవాలన్నమాట. ప్రోటీన్లు మన శరీరంలో అనేక విధులను నిర్వహిస్తాయి.



ప్రోటీన్ల వల్ల జీవక్రియలు సరిగ్గా నిర్వహించబడతాయి. అలాగే కండరాలు అభివృద్ధి చెందుతాయి. రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. అయితే కొందరు నిత్యం కార్బొహైడ్రేట్లు లేదా కొవ్వులను అధికంగా తింటుంటారు. ప్రోటీన్లను సరిగ్గా తీసుకోరు. దీంతో ప్రోటీన్ల లోపం ఏర్పడుతుంది. ఇది వస్తే ప్రమాదంలో పడినట్లే అని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. కనుక ప్రోటీన్ల లోపం ఏర్పడకుండా చూసుకోవాలి. అయితే మన శరీరానికి ప్రోటీన్లు సరిగ్గా లభించకపోతే అప్పుడు మన శరీరం కొన్ని సంకేతాలను తెలియజేస్తుంది. అవేమిటంటే..

### జుట్టు ఆరోగ్యం..

ప్రోటీన్లను సరిగ్గా తీసుకోకపోతే మన శరీరంలోని కండరాలకు శక్తి సరిగ్గా లభించదు. దీంతో కండరాలు బలహీనంగా మారి నొప్పి వస్తాయి. రోజూ మీరు చేసే చిన్న చిన్న పనులను కూడా చేయలేకపోతుంటారు. కండరాలను టచ్ చేస్తే చాలు తీవ్రమైన నొప్పి ఉంటుంది. ఈ లక్షణాలు కనిపిస్తుంటే ప్రోటీన్ల లోపం వచ్చిందని అర్థం చేసుకోవాలి. అలాగే ప్రోటీన్ల లోపం జుట్టు ఆరోగ్యంపై కూడా ప్రభావం చూపిస్తుంది. ప్రోటీన్ల లోపం ఉంటే జుట్టుకు పోషణ లభించదు. దీంతో జుట్టు పలుచగా మారుతుంది. బలహీనమవుతుంది. జుట్టు నిర్జీవంగా కనిపిస్తుంది. జుట్టు కుదుళ్లు కూడా బలహీనంగా మారి జుట్టు రాలుతుంది. ఈ లక్షణాలు కనిపిస్తున్నా కూడా ప్రోటీన్ల లోపం ఉందని అర్థం చేసుకోవాలి.

### రోగ నిరోధక వ్యవస్థ..

మన శరీర రోగ నిరోధక వ్యవస్థ సాఫీగా పనిచేయాలంటే అందుకు ప్రోటీన్లు అవసరం అవుతాయి. అయితే ప్రోటీన్ల లోపం ఉంటే దాని ప్రభావం రోగ నిరోధక వ్యవస్థపై కూడా పడుతుంది. దీంతో ఇమ్యూనిటీ తగ్గిపోతుంది. ఫలితంగా తరచూ దగ్గు, జలుబు, ఫ్లూ బారిన పడుతుంటారు. లేదా ఈ వ్యాధులు వస్తే ఒక పట్టాన తగ్గవు. నెలల తరబడి అలాగే ఉంటాయి. ఈ లక్షణాలు కూడా ప్రోటీన్ లోపాన్ని తెలియజేస్తాయి. అలాగే ప్రోటీన్ల లోపం ఉంటే శరీరానికి శక్తి సరిగ్గా లభించక తీవ్రమైన అలసట, నీరసం ఉంటాయి. చిన్న పని చేసినా కూడా విపరీతంగా అలసిపోతారు. మెట్లు ఎక్కలేకపోతుంటారు. ఆయాసం వస్తుంది. శరీరంలో శక్తి స్థాయిలు తగ్గినట్లు అనిపిస్తుంది. బలహీనంగా మారిపోతారు. ఇవన్నీ ప్రోటీన్ల లోపం ఉందని చెప్పే లక్షణాలే.

### నొప్పులు, వాపులు..

ప్రోటీన్ల లోపం ఉంటే ఉన్నట్లుండి సడెన్ గా బరువు పెరగడమో లేదా తగ్గడమో జరుగుతుంది. అధిక బరువు ఉన్నవారు బరువును తగ్గించుకోలేకపోతుంటారు. అలాగే పాదాలు, అర చేతులతోపాటు శరీరంలోని ఇతర భాగాల్లోనూ వాపులు కనిపిస్తాయి. ఆ ప్రాంతంలో నొక్కితే సొట్టపడి చర్మం లోపలికి పోతుంది. ఆయా భాగాల్లో విపరీతమైన నొప్పి ఉంటుంది. నొప్పిని భరించలేకపోతుంటారు. ప్రోటీన్ల లోపం కారణంగా శరీరంలో ద్రవాల అసమతుల్యత ఏర్పడి అలా జరుగుతుంది. కనుక ఈ లక్షణాలను కూడా ప్రోటీన్ల లోపంగానే భావించాలి. ప్రోటీన్ల లోపం ఉంటే గోర్లకు సరిగ్గా పోషకాలు లభించవు. దీంతో గోర్లు బలహీనంగా మారి విరిగిపోతుంటాయి. గోర్లు పలుచగా మారిపోతాయి. అలాగే కొందరి గోర్లు రంగు కూడా మారుతాయి. ఇలా పలు లక్షణాలను బట్టి ప్రోటీన్ల లోపం వచ్చిందని అర్థం చేసుకోవచ్చు. డాక్టర్ వద్దకు వెళితే సరైన చికిత్స అందిస్తారు. ప్రోటీన్ల లోపం పోవాలంటే ప్రోటీన్లు ఉండే ఆహారాలను రోజూ తినాల్సి ఉంటుంది.

# ఎముకలు దృఢంగా వుండాలంటే వేటిని తినాలి ?

హెల్త్ న్యూస్,07 మార్చి (క్రాంతి న్యూస్ ): దృఢమైన ఎముకలు. కొంతమందిలో ఎముకలు బలహీనంగా వుంటాయి. కాస్తంత బలమైన పనులు చేస్తే కాళ్ల నొప్పులు, చేతులు, వెన్ను నొప్పి అంటుంటారు. దీనికి కారణం ఎముక పుష్టి పెరిగే ఆహారాన్ని తీసుకోకపోవడమే. ఎలాంటి ఆహారం తీసుకుంటే ఎముకలు దృఢంగా మారుతాయో తెలుసుకుందాము. వాల్ నట్స్‌లో కాల్షియం ఉంటుంది. వీటిని పాలతో కలిపి తింటే మంచిది.సాల్మన్ చేపలను తినడం వల్ల ఎముకలు దృఢంగా ఉంటాయి.కోడిగుడ్లలో ప్రోటీన్లు, పోషకాలు పుష్కలంగా ఉంటాయి. కాబట్టి వాటిని తీసుకోవాలి.బచ్చలికూరలో ఐరన్, కాల్షియం, విటమిన్ కె ఉంటాయి కనుక తరచు ఈ ఆకు కూరను తింటుండాలి. ఎర్ర ముల్లంగిలో కాల్షియం ఎక్కువగా ఉంటుంది. ఇందులో విటమిన్ ఎ, విటమిన్ సి ఉంటాయి.పాలలో కాల్షియం పుష్కలంగా ఉంటుంది కనుక ఎముకల బలానికి తోడ్పడుతాయి.సోయాబీన్‌లో పాలతో సమానమైన కాల్షియం ఉంటుంది.పాలు, సోయాబీన్స్ తర్వాత, అత్యధిక కాల్షియం కంటెంట్ కలిగిన కూరగాయ బ్రోకలీ.




# అరటి కాండం రసం తాగితే ఏమవుతుంది?

హెల్త్ న్యూస్,07 మార్చి (క్రాంతి న్యూస్ ): అరటి ఆకు, అరటి కాండం. అరటి ఆకులో భోజనం చేస్తే ఆరోగ్యానికి ఎంతో మంచిది అని పెద్దలు చెపుతారు. అరటి కాండంను తింటే కలిగే ప్రయోజనాలు వున్నాయి. అరటి కాండంలో పీచుపదార్థం వుంటుంది, అందువల్ల దీనిని తీసుకుంటే అధిక బరువును తగ్గించుకోవచ్చు.అరటి కాండంలో వున్న విటమిన్ బి6, పొటాషియంలు హిమోగ్లోబిన్‌ను వృద్ధి చేయడంతో పాటు బీపీని కంట్రోల్ చేస్తాయి. లేత అరటి కాండం రసాన్ని తీసుకుంటే ట్యుబర్క్యులోసిస్ బ్యాక్టీరియాను నశింపజేస్తుంది.అరటి కాండం రసం తీసుకుంటే మూత్ర సంబంధిత వ్యాధులు సైతం తగ్గుతాయి.కిడ్నీల్లో రాళ్లు, గాల్ బ్లాడర్ లోని రాళ్లను అరటి కాండం రసం తగ్గిస్తుందని చెపుతారు.మలబద్ధకం సమస్య వున్నవారు అరటి కాండం కూరను తింటుంటే సమస్య తీరుతుంది.



# మళ్లీ బరిలో సునీల్ ఛెత్రి



స్పోర్ట్స్ న్యూస్,07 మార్చి (క్రాంతి న్యూస్ ): ఫుట్‌బాల్ దిగ్గజం సునీల్ ఛెత్రి మళ్లీ మైదానంలో మెరవనున్నాడు. అతడు రిటైర్మెంట్‌ను వెనక్కి తీసుకున్నాడు. "సునీల్ ఛెత్రి తిరిగొచ్చాడు. భారత ఫుట్‌బాల్ దిగ్గజం, కెప్టెన్ మార్చిలో ఫిఫా మ్యాచ్‌లు ఆడేందుకు సిద్ధమవుతున్నాడు" అని భారత ఫుట్‌బాల్ సమాఖ్య (ఏఐఎఫ్ఎఫ్) ఎక్స్‌లో పేర్కొంది. 40 ఏళ్ల ఛెత్రి నిరుడు జూన్‌లో రిటైర్మెంట్ ప్రకటించిన సంగతి తెలిసిందే. అంతర్జాతీయ ఆటకు వీడ్కోలు పలికిన అతడు ఇండియన్ సూపర్ లీగ్‌లో కొనసాగుతున్నాడు. ఈ సీజన్‌లో 12 గోల్స్‌తో అత్యధిక గోల్స్ చేసిన భారత ఆటగాళ్లలో అగ్రస్థానంలో ఉన్నాడు. నిరుడు పట్టికలో ఆఖరి నుంచి మూడో స్థానంలో నిలిచిన బెంగళూరు ఎఫ్‌సీ.. సునీల్ ప్రతిభతో ఈసారి ప్లేఆఫ్స్‌కు దూసుకొచ్చింది. అత్యుత్తమ ఫామ్‌లో ఉన్న అతడు.. ఏఐఎఫ్ఎఫ్ విజ్ఞప్తి మేరకు రిటైర్మెంట్‌ను వెనక్కి తీసుకున్నాడు. భారత్.. ఈ నెల బంగ్లాదేశ్, మాల్దీవులతో ఆడనుంది.

# ఫైనల్‌కు వర్షం ముప్పు లేదు! కానీ 'టై' అయితే.. విజేతగా ఎవరు?

స్పోర్ట్స్ న్యూస్,07 మార్చి (క్రాంతి న్యూస్ ): ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ–2025 తుది అంకానికి చేరుకుంది. మొత్తం ఎనిమిది జట్లు భాగమైన ఈ వన్డే టోర్నమెంట్లో టీమిండియా–న్యూజిలాండ్ ఫైనల్‌కు చేరుకున్నాయి. టైటిల్ కోసం దుబాయ్ వేదికగా ఆదివారం ఇరుజట్లు తలపడనున్నాయి. కాగా ఐసీసీ నాకౌట్ మ్యాచ్‌లలో కివీస్ భారత జట్టుపై మెరుగైన రికార్డు కలిగి ఉంది.



పాతికేళ్ల క్రితం అలా 2000లో చాంపియన్స్ ట్రోఫీ(నాడు ఐసీసీ నాకౌట్ ట్రోఫీ) తుదిపోరులో టీమిండియాపై గెలుపొంది న్యూజిలాండ్ టైటిల్ సాధించింది. అనంతరం 2019 వన్డే వరల్డ్‌కప్ సెమీ ఫైనల్లో కోహ్లి సేనను ఓడించడంతో పాటు.. 2023 వరల్డ్ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్లోనూ టీమిండియాపై గెలుపొంది ట్రోఫీని ఎగురేసుకుపోయింది.

ఈ క్రమంలో సొంతగడ్డపై వన్డే వరల్డ్‌కప్–2023లో భారత్ న్యూజిలాండ్‌పై ప్రతీకారం తీర్చుకుంది. సెమీస్ మ్యాచ్‌లో కివీస్‌ను చిత్తు చేసి ఫైనల్‌కు దూసుకువెళ్లింది. ఇక తాజా చాంపియన్స్ ట్రోఫీ ఎడిషన్ గ్రూప్ దశలోనూ రోహిత్ సేనదే సాంట్నర్ బృందంపై పైచేయిగా ఉంది.

గ్రూప్–'ఏ' నుంచి పోటీపడ్డ ఈ రెండు జట్లు బంగ్లాదేశ్, పాకిస్తాన్‌లను ఓడించి సెమీస్ చేరుకున్నాయి. అయితే, గ్రూప్ దశలో ఆఖరిదైన మ్యాచ్‌లో మాత్రం టీమిండియా న్యూజిలాండ్‌ను ఓడించి టాపర్‌గా నిలిచింది.

అనంతరం సెమీ ఫైనల్లో ఆస్ట్రేలియాను ఓడించి ఫైనల్ చేరగా.. న్యూజిలాండ్ సౌతాఫ్రికాను చిత్తు చేసి టీమిండియాతో ఢీకొట్టేందుకు సిద్ధమైంది. ఈ నేపథ్యంలో పటిష్టమైన ఇరుజట్ల మధ్య ఈ పోటీ మరింత ఆసక్తికరంగా మారనుంది.

టైటిల్ పోరు 'టై'గా మారితే పరిస్థితి ఏంటి?

మరి ఒకవేళ సమవుజ్జీల మధ్య టైటిల్ పోరు 'టై'గా మారితే పరిస్థితి ఏంటి?.. సూపర్ ఓవర్లోనూ ఇద్దరూ సరిసమానంగా ఉంటే విజేతగా ఎవరిని నిర్ణయిస్తారు? అనే ప్రశ్నలు సగటు అభిమాని మదిలో మెదులుతున్నాయి.

ఇక దుబాయ్‌లో వర్షం ముప్పులేదు. కానీ ఒకవేళ వర్షం కారణంగా ఫైనల్ మ్యాచ్ రద్దయితే ఇరుజట్లను సంయుక్త విజేతగా ప్రకటిస్తారు. 2002లో వరణుడి కారణంగా ఫైనల్ మ్యాచ్ సాగే వీలు లేకపోవడంతో భారత్– శ్రీలంకను టైటిల్ విజేతగా ప్రకటించారు. నిజానికి అప్పుడు రెండురోజుల్లో 110 ఓవర్ల ఆట పూర్తైనా.. ఆపై కొనసాగించే పరిస్థితి లేకపోవడంతో ఇలాంటి నిర్ణయం తీసుకోవాల్సి వచ్చింది.

# చాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌కు మ్యాట్ హెన్రీ డౌటే.. గాయంతో బాధపడుతున్న కివీస్ పేస్ బౌలర్



స్పోర్ట్స్ న్యూస్,07 మార్చి (క్రాంతి న్యూస్ ): న్యూజిలాండ్ పేస్ బౌలర్ మ్యాట్ హెన్రీ .. ఆదివారం జరగనున్న చాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో ఆడేది అనుమానంగా ఉంది. లాహోర్‌లో దక్షిణాఫ్రికాతో జరిగిన సెమీస్ మ్యాచ్‌లో అతను గాయపడ్డాడు. క్యాచ్ పట్టే తరుణంలో అతను కింద పడ్డాడు. ఆ సమయంలో అతని కుడి భుజానికి గాయమైంది. అయితే మ్యాట్ హెన్రీ త్వరగా కోలుకుంటాడని ఆశిస్తున్నట్లు కివీస్ కోచ్ గ్యారీ స్టీడ్ తెలిపారు.

టోర్నీలో ఎక్కువ వికెట్లు తీసుకున్న బౌలర్‌గా హెన్రీ నిలిచాడు. అతను ఇప్పటి వరకు 10 వికెట్లు తీసుకున్నాడు. భారత్‌తో జరిగిన గ్రూపు మ్యాచ్‌లో అతను 5 వికెట్లు తీసుకున్న విషయం తెలిసిందే. భుజంపై పడడంతో ప్రస్తుతం మ్యాట్ ఇబ్బందిపడుతున్నాడని, ఒకవేళ అతను బౌలింగ్ చేయగలిగితే తమకు పాజిటివ్‌గా ఉంటుందని కోచ్ స్టీడ్ తెలిపారు. మ్యాచ్ సమయానికి కోలుకుంటాడని ఆశిస్తున్నామని, ఈ మ్యాచ్‌లో ఆడేందుకు అతనికి అవకాశాలు కల్పిస్తామని, కానీ ఇప్పుడే ఏమీ చెప్పలేమన్నారు.

న్యూజిలాండ్ ఈ టోర్నీలో ఒకే మ్యాచ్ ఓడింది. భారత్ చేతిలోనే ఆ మ్యాచ్‌లో పరాజయం చవిచూసింది. అయితే ఆ మ్యాచ్‌లో హెన్రీ అద్భుతంగా బౌల్ చేశాడు. ఒకవేళ గాయపడ్డ హెన్రీ బరిలోకి దిగితే, అప్పుడు మ్యాచ్ రసవత్తరంగా మారే ఛాన్సు ఉంది.

# ప్లేయర్ ఆఫ్ ద మంత్ నామినీగా శుభ్‌మన్ గిల్.. రేసులో మరో ఇద్దరు స్టార్లు

స్పోర్ట్స్ న్యూస్,07 మార్చి (క్రాంతి న్యూస్ ): ఫిబ్రవరి నెల ప్లేయర్ ఆఫ్ ద మంత్ నామినీల వివరాలను ఐసీసీ ఇవాళ (మార్చి 7) ప్రకటించింది. పురుషుల విభాగంలో టీమిండియా యువ ఆటగాడు శుభమన్ గిల్, న్యూజిలాండ్ ఆల్‌రౌండర్ గ్లెన్ ఫిలిప్స్, ఆస్ట్రేలియా స్టార్ ప్లేయర్ స్టీవ్ స్మిత్ నామినేట్ అయ్యారు. మహిళల విభాగంలో అలానా కింగ్ (ఆస్ట్రేలియా లెగ్ స్పిన్నర్), అన్నాబెల్ సదర్లాండ్ (ఆసీస్ బ్యాటర్), తిసాట్నా పుత్తవోంగ్ (థాయ్‌ల్యాండ్ బౌలర్) నామినీస్‌గా నిలిచారు.



ఫిబ్రవరిలో ఆయా ఫార్మాట్లలో అత్యుత్తమ ప్రదర్శనలు కనబర్చిన వారిని ఐసీసీ నామినీస్‌గా ఎంపిక చేసింది. ఓటింగ్ ఆధారంగా ప్లేయర్ ఆఫ్ ద మంత్ విజేతలను ప్రకటిస్తారు.

శుభ్‌మన్ గిల్: ఫిబ్రవరి నెలలో గిల్ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. ఈ నెలలో అతను 100కుపైగా సగటుతో 406 పరుగులు చేశాడు. ఇంగ్లండ్‌తో జరిగిన మూడు వన్డేల సిరీస్‌లో గిల్ వరుసగా 87, 60, 112 పరుగులు చేశాడు. అనంతరం ఛాంపియన్స్ ట్రోఫీలో బంగ్లాదేశ్‌పై మరో సెంచరీ బాదాడు. ఇదే నెలలో గిల్ ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో నంబర్ వన్ స్థానానికి ఎగబాకాడు.

గ్లెన్ ఫిలిప్స్: ఫిబ్రవరి నెలలో ఫిలిప్స్ అద్భుత ప్రదర్శనలు చేశాడు. ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు పాకిస్తాన్‌లో జరిగిన వన్డే సిరీస్‌లో కీలక ఇన్నింగ్స్‌లు ఆడాడు. ఈ సిరీస్‌లో ఫిలిప్స్ వరుసగా 28 నాటౌట్, 20 నాటౌట్, 106 (74 బంతుల్లో 7 సిక్సర్లు) స్కోర్లు చేశాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో పాకిస్తాన్‌తో జరిగిన మ్యాచ్‌లోనూ ఫిలిప్స్ విజృంభించాడు. ఈ మ్యాచ్‌లో ఫిలిప్స్ మెరుపు అర్ధ సెంచరీ (39 బంతుల్లో 61) సాధించాడు. ఇదే మ్యాచ్‌లో ఫిలిప్స్ పాక్ కెప్టెన్ మహ్మద్ రిజ్వాన్ క్యాచ్‌ను నమ్మశక్యంకాని రీతిలో అందుకున్నాడు.

స్టీవ్ స్మిత్: ఫిబ్రవరి నెలలో స్మిత్ టెస్ట్‌ల్లో అద్భుతంగా రాణించాడు. ఈ నెలలో శ్రీలంకతో జరిగిన రెండు టెస్ట్‌ల్లో స్మిత్ రెండు సెంచరీలు బాదాడు. ఫలితంగా ఈ సిరీస్‌లో స్మిత్ ప్లేయర్ ఆఫ్ ద సిరీస్ అవార్డు గెలుచుకున్నాడు. ఈ ప్రదర్శనలతో స్మిత్ ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్స్‌లో టాప్–5లోకి చేరుకున్నాడు.



# నయనతార తొలిసారి

మూవీ న్యూస్,07 మార్చి (క్రాంతిన్యూస్):తన సినిమాల ప్రారంభోత్సవాల్లో... ప్రచార కార్యక్రమాల్లో నయనతార కనిపించరు. అలాంటిది ఈసారి అందరినీ ఆశ్చర్య పరుస్తూ ఆమె సినిమా ప్రారంభోత్సవానికి హాజరయ్యారు. నయనతార ప్రధాన పాత్రధారిగా... సుందర్.సి దర్శకత్వంలో 'మూకుతి అమ్మన్ 2' రూపొందుతోంది. విజయవంతమైన 'మూకుతి అమ్మన్'కి కొనసాగింపుగా రూపొందుతున్న చిత్రమిది. తొలి చిత్రం తెలుగులో 'అమ్మోరు తల్లి'గా అనువాదమై ఆదరణ పొందింది. కొనసాగింపు చిత్రాన్ని ఐవీ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థతోకలిసి డా.ఇషారి కె.గణేశ్‌నిర్మిస్తున్నారు. ఇందులో సుందర్.సితోపాటు, దునియా విజయ్, రెజీనా, యోగిబాబు, ఊర్వశి, అభినయ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. రూ.కోటితో నిర్మించిన భారీ సెట్‌లో పూజా కార్యక్రమాలతో సినిమా ప్రారంభమైంది. సినీ ప్రముఖులు మీనా, ఖుష్బూ, సునీల్ నారంగ్, జగదీశ్, సి.కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## నేను కంఫర్ట్‌గా లేనని

# చెప్పినా కూడా ఫోటోలు తీస్తారా...



మూవీ న్యూస్,07 మార్చి (క్రాంతిన్యూస్ ): టాలీవుడ్ యువ నటి రుక్సార్ ధిల్లాన్ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. కన్నడ చిత్రం "రన్ ఆంటోని"తో సినీ రంగంలోకి అడుగుపెట్టిన ఈ భామ.. తెలుగులో 'ఆకతాయి' సినిమాతో ఎంట్రీ ఇచ్చింది. అయితే ఈ సినిమా బ్రేక్ ఇవ్వకపోగా.. నాని నటించిన 'కృష్ణార్జున యుద్ధం' సినిమాలో హీరోయిన్‌గా నటించి గుర్తింపు తెచ్చుకుంది. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి విజయం సాధించడమే కాకుండా, ఆమె నటనకు విమర్శకుల నుండి సానుకూల స్పందనలు లభించాయి. అనంతరం 'ఏబీసీడీ', 'అశోక వనంలో అర్జున కళ్యాణం' సినిమాల్లో నటించి ప్రేక్షకులను అలరించింది ఈ భామ. అయితే రుక్సార్ ధిల్లాన్ నటిస్తున్న తాజా చిత్రం దిల్ రూబా . రొమాంటిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ సినిమాలో కిరణ్ అబ్బవరం కథానాయకుడిగా నటిస్తుండగా.. విశ్వ కరుణ్ దర్శకత్వం వహిస్తున్నాడు. గురువారం ఈ సినిమా ట్రైలర్ లాంఛ్ వేడుకను నిర్వహించారు మేకర్స్. అయితే ఈ వేడుకలో కొందరు జర్నలిస్ట్‌లు చేసిన పని రుక్సార్‌కి ఆగ్రహం తెప్పించింది.


తన అసౌకర్యాన్ని పట్టించుకోకుండా కొందరు జర్నలిస్ట్‌లు ఫోటోలు తీస్తూనే ఉన్నారని విమర్శించింది. నేను కంఫర్ట్‌గా లేనని చెప్పినా కూడా ఫోటోలు తీస్తారా? అంటూ జర్నలిస్ట్‌లను ప్రశ్నించింది. ప్రేమతో కూడా చెప్పాను ఫొటోలు తీయవద్దు నేను కంఫర్ట్‌గా లేనని అయిన కూడా వినట్లేదు. నేను పేర్లు చెప్పలేను కానీ ఇంకోసారి ఇలా చేయకండంటూ" రుక్సార్ చెప్పుకోచ్చింది.

# 'రాబిన్‌హుడ్'తో ఆటపాట

మూవీ న్యూస్,07 మార్చి (క్రాంతిన్యూస్ ): 'రొమాంటిక్' 'రంగ రంగ వైభవంగా' వంటి చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు చేరువైంది కేతికా శర్మ. తెలుగులో ఈ భామ మంచి బ్రేక్‌కోసం ఎదురుచూస్తున్నది. తాజాగా ఈ సొగసరి నితిన్ 'రాబిన్‌హుడ్' చిత్రంలో ఓ ప్రత్యేక గీతంలో నర్తించనుంది. వెంకీ కుడుముల దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తున్నది. ఈ నెల 28న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సినిమాలోని మూడో గీతాన్ని ఈ నెల 10న రిలీజ్ చేయబోతున్నారు. ఈ పాటలో కేతికా శర్మ అల్ట్రా గ్లామరస్ అవతార్‌లో కనిపిస్తుందని, జీవీ ప్రకాష్ కుమార్ బాణీ హైలైట్‌గా నిలుస్తుందని మేకర్స్ తెలిపారు. హీస్ట్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా 'రాబిన్‌హుడ్' చిత్రాన్ని తెరకెక్కించారు. ఇప్పటికే విడుదలైన రెండు పాటలకు మంచి స్పందన లభిస్తున్నదని, మ్యూజికల్‌గా ఈ సినిమా అందరిని అలరిస్తుందని చిత్రబృందం పేర్కొంది. శ్రీలీల, రాజేంద్రప్రసాద్, వెన్నెల కిషోర్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి నిర్మాతలు: నవీన్ యెర్నేని, వై.రవిశంకర్, రచన–దర్శకత్వం: వెంకీ కుడుముల.



# మూడు తరాల కథ




మూవీ న్యూస్,07 మార్చి (క్రాంతి న్యూస్ ): హీరో శర్వానంద్ కథానాయకుడిగా ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్ ఓ చిత్రాన్ని నిర్మిస్తున్నది. 'శర్వా36' వర్కింగ్ టైటిల్‌తో రూపొందుతోన్న ఈ సినిమాకు అభిలాష్ కంకర దర్శకుడు. ఈ సినిమా షూటింగ్ చివరి దశకు చేరుకున్నది. త్వరలోనే టైటిల్‌ని ప్రకటించనున్నారు. గురువారం శర్వానంద్ పుట్టినరోజు సందర్భంగా, ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ, ఈ సినిమాలోని శర్వా లుక్‌ను రివీల్ చేస్తూ ఓ పోస్టర్‌ని మేకర్స్ విడుదల చేశారు. టోర్న్ జీన్స్, ట్కస్టైలిష్ స్పోర్ట్స్ జాకెట్, షేడ్స్ ధరించి యమహా ఆర్ఎక్స్–100 బైక్‌పై కూర్చున్న శర్వాను ఈ లుక్‌లో చూడొచ్చు. ఈ పోస్టర్‌లో శర్వానంద్ కూల్‌గా, ఎనర్జిటిక్‌గా కనిపిస్తున్నారు. శర్వానంద్ కెరీర్‌లో సవాలుతో కూడిన పాత్రను ఇందులో చేస్తున్నారని, ఉద్రేకపూరితమైన పోరాటాలతో అదరగొట్టనున్నారని, మోటోక్రాస్ రేసింగ్ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా ఉంటుందని, ఇది మూడు తరాల కథ అని మేకర్స్ చెబుతున్నారు. మాళవిక నాయర్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో బ్రహ్మాజీ, అతుల్ కులకర్ణి కీలక పాత్రధారులు. ఈ చిత్రానికి కెమెరా: జె.యువరాజ్, సంగీతం: గిబ్రాన్, నిర్మాతలు: వంశీ–ప్రమోద్.

# ధైర్యంగా ఎలా ఉండాలో తానే నేర్పింది



మూవీ న్యూస్,07 మార్చి (క్రాంతి న్యూస్ )):బాలీవుడ్ బ్యూటీ అనన్య పాండే రియల్ లైఫ్ ఇన్సిడెంట్స్‌పై ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసింది. వారసత్వంతో ఇండస్ట్రీలోకి వచ్చిన ఈ అమ్మడికి మొదట్లో కెరీర్ పరమైన ఇబ్బందులు తప్పు లేదు. ఈ నేపథ్యంలో తాజాగా సినీ పరిశ్రమలో మహిళలు ఎదుర్కొంటున్న సవాళ్లను అనన్య వెలుగులోకి తెచ్చింది.

మన అవసరాలు, సమస్యల గురించి నిర్మొహమాటంగా, ధైర్యంగా చెప్పాలనేది దీపికా పదుకొణే నుంచే నేర్చుకున్నా అని చెప్పుకొచ్చింది. ఈ విషయం తనకు 'గెహ్రాయాన్' సినిమా సెట్ లోనే అర్థమైందని చెబుతోంది. ఆ సినిమాలో నా సహ నటి దీపికా పదుకొణె నటించింది. ఆమె సెట్లో ప్రతి ఒక్కరికీ అండగా నిలబడేదని తెలిపింది. ప్రతి ఒక్కరినీ ప్రేమగా పలకరించేదని, అందరితోనూ మర్యాదపూర్వకంగా వ్యవ హరించేదని తెలిపింది. ఆమె స్టార్ హోదాలో ఉన్నా కొంచెం కూడా గర్వం కనిపించడంటోంది. ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలన్న జీవిత సూత్రం ఆమె నుంచే నేర్చుకున్నానని చెప్పింది.

Printed, Published and owned by ----------------------, Printed at ----------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com